# సూర్య

చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా

ఆదివారం | 7 జనవరి 2024 | పేజీలు 8


## అక్రమ భూ పంపిణీని అరికట్టాలి-టిడిపి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వైసీపీ నాయకులు మండలంలో భూఆక్రమణకుల పాల్పడుతూ భూ పంపిణీ పేరుతో అక్రమాలకు పాల్పడుతున్నారని ఎన్నారై కోఆర్డినేటర్ గురుసాల కిషన్ తీవ్రంగా విమర్శించారు. శనివారం వెదురుకుప్పం తహసిల్దార్ కార్యాలయం ఎదుట టిడిపి, జనసేన సంయుక్తంగా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కిషన్ చందు మాట్లాడుతూ మండలంలో వైసీపీ నాయకుల అక్రమాలు అధికమైపోతున్నాయని, ప్రభుత్వం సేజారిపోతుందన్న భయంతో ఇల్లు చక్కబెట్టుకోవాలన్న ఉద్దేశంతో భూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పేదవాడికి ప్రభుత్వ భూమిని పంచాల్సిన రెవిన్యూ అధికారులు వైసీపీ నాయకుల ఒత్తిడి లకు లోనై సామాన్య ప్రజలకు మేలు చేయడం లేదన్నారు. గ్రామ సభలు నిర్వహించి నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ భూమిని పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాల పైగా అయినప్పటికీ

మిగతా 2 లో

## వసతులు మెచ్చేలా... చదువులు నచ్చేలా..!

### - కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ కు న్యాక్ ఏ గ్రేడ్




**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం గ్రామీణ ప్రాంతంలో సాంకేతిక విద్యలో విద్యార్థులను ఉన్నత స్థానములో తీర్చి దిద్దాలనే ముఖ్య ఉదేశంతో 2001లలో స్థాపితమై రాష్ట్రానికే తలామణికమయిన కుప్పం ఇంజనీరింగ్ కళాశాలకు న్యాక్ - ఏ (నాక్ - ఏ) హెూదా లభించింది. నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) నిపుణుల బృందం అటల్ చౌదరి ఆధ్వర్యంలో డా.మాణిక్ కుమార్ మరియు డా. నరేష్ పటేల్ సభ్యులతో రెండు రోజులపాటు కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ లో పర్యటించారు. కళాశాలలో అమలుచేసే విద్యా విధానాలు, ఫలితాలు, అధ్యాపకులు, పరిశోధనా విభాగాలు, మౌలికీ సౌకర్యాలు, విద్యార్థులకు అందించే సదుపాయాలు లాంటి విభాగాల్లో నాణ్యతను క్రమశిక్షణతో కూడిన నిర్వహణ, సాంకేతిక అంశాల్లో ప్రగతిని సమీక్షించిన అనంతరం సిజీపిఏ 3.22 స్కోరుతో న్యాక్ ఏ హెూదా ఇచ్చేందుకు ఆమోదముద్ర వేసింది. దీనితో జాతీయ స్థాయిలో పేరుగాంచిన పలు కాలేజీ ల సరసన కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ కు సముచిత స్థానం దక్కింది.కుప్పం ఇంజనీరింగ్ కాలేజీకు ఇదివరకే ఎన్ బి ఎ గుర్తింపు పొందింది. ఐ.ఎస్. ఓ 9001:2008 చే ధృవీకరించబడింది. యూజీసీ 2(ఎఫ్) 12(బి) స్టేటస్ పొందినది మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే 'ఏ' గ్రేడ్ విద్యాసంస్థగా గుర్తింపబడినది అని తెలిపారు.కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ కు న్యాక్ - ఏ గుర్తిపు లభించినందుకు బి.సి.ఎన్ విద్యాసంస్థల చైర్మన్బి.సి. నాగరాజు హర్షం వ్యక్తం చేస్తారు. అయన మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ పూర్తి అయిన విద్యార్థులు కాలేజీ క్యాంపస్ సెలక్షన్ లోనే ఉద్యోగాలు పొందడమే కాదు ఇతరులకు ఉద్యోగాలు కల్పించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, న్యాక్-ఏ గ్రేడు సాధించిన కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ త్వరలోనే అటానమస్ కాలేజీగా యూ జీ సి అనుమతులతో గుర్తింపు పొందడం జరుగుతుందని, అటానమస్ కాలేజీగా మారిన వెంటనే ప్రపంచస్థాయి సంస్థలకు అనుగుణముగా సిలబస్ మార్చుకొనే స్వేచ్ఛ ఉంటుందని, సాఫ్ట్ వేర్ రంగములో ఆధునిక కోర్సులు అయిన ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్, బిగ్ డేటా, బ్లాక్ చైన్ టెక్నాలజీ క్లౌడ్ కంప్యూటింగ్, రోబోటిక్స్, డ్రోన్ టెక్నాలజీ కోర్స్ లకు సంబందించిన సిలబస్ మా విద్యాసంస్థే రూపొందించుకొని ఉత్తమ ప్రపంచస్థాయి ఇంజినీర్లను తయారుచేస్తామనీ

మిగతా 2 లో

ఏంటీఎస్ ఉపాధ్యాయుల జీతాల బిల్లులలో

## జాప్యం ఎందుకు?

### వైయస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ సూటి ప్రశ్న



**పలమనేరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ తరపున 1998, 2008 ఏంటీఎస్ ఉపాధ్యాయులుగా నియమించిన వారికి జీతాలు చెల్లింపులో ప్రతినెలా ఆలస్యం ఎందుకు అవుతుందోనని వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ చిత్తూరు జిల్లా గౌరవ సలహాదారు ఎన్.సోమచంద్రారెడ్డి సూటిగా ప్రశ్నించారు.ఇదే విషయమై శనివారం సాయంత్రం పలమనేరు ఎస్.టీ.ఓ.అధికారులను వైఎస్ఆర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏంటిఎస్ ఉపాధ్యాయుల జీతాల చెల్లింపు విషయంలో కొన్ని మండలాల డ్రాయింగ్ అధికారులు వివక్ష చూపుతున్నారని,దీనిని నివారించి రెగ్యులర్ ఉపాధ్యాయులతో పాటు వీరి బిల్లులు

మిగతా 2 లో

పాదయాత్ర లో పెన్షన్ 2 వేలు నుండి రూ.3 వేల కు పెంచి ఇస్తానని ఇచ్చిన మాట కు కట్టుబడి అవ్వాతాతలకు రూ.3 వేలు పింఛన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పేదల ప్రజల కష్టం విన్నాను, నేను ఉన్నాను అని కులాలు, మతాలు, పార్టీలు చూడకుండా అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుదన్నారు. పేదల తల రాత మార్చేసేది ఒక్క చదువుని నమ్మి విద్యకు పెద్ద పీఠం వేయడం జరిగిందని, పిల్లలను చదివించుకోవాలని అప్పుడే పేదల తల రాతలు మారి వారు అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతారని ముఖ్యమంత్రి ఆలోచించి పిల్లల చదువుకు అమ్మఒడి తో పాటుగా జగనన్న కిట్ తో బుక్స్,షూస్, సాక్స్ లు,బెల్ట్, యూనిఫారం,బ్యాగ్,ఇంగ్లీష్ మీడియం విద్యా భోధన, 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్ తో ఉన్న ట్యాబ్ ల పంపిణీ, విదేశీ విద్యా దీవెన అందిస్తున్నారన్నారు.

### పాదయాత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి అవ్వాతాతలకు

## రూ.3 వేలు పెన్షన్ పెంపు

### - ఉప ముఖ్యమంత్రి కె. నారాయణ స్వామి



**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన మాట కు కట్టుబడి అవ్వాతాతలకు రూ.3 వేలు పింఛన్ ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.నారాయణ స్వామి పేర్కొన్నారు. పాల సముద్రం మండల కేంద్రం, జడ్పీ హై స్కూల్ నందు పండుగ వాతావరణం లో వైఎస్ఆర్ పెన్షన్లు కానుక పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ పాదయాత్ర లో పెన్షన్ వు.2 వేలు నుండి రూ.3 వేల కు పెంచి ఇస్తానని ఇచ్చిన మాట కు కట్టుబడి అవ్వాతాతలకు రూ.3 వేలు పింఛన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పేదల ప్రజల కష్టం విన్నాను, నేను ఉన్నాను అని కులాలు, మతాలు, పార్టీలు చూడకుండా అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుదన్నారు. పేదల తల రాత మార్చేసేది ఒక్క చదువుని నమ్మి విద్యకు పెద్ద పీఠం వేయడం జరిగిందని, పిల్లలను చదివించుకోవాలని అప్పుడే పేదల తల రాతలు మారి వారు అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతారని ముఖ్యమంత్రి ఆలోచించి పిల్లల చదువుకు అమ్మఒడి తో పాటుగా జగనన్న కిట్ తో బుక్స్,షూస్, సాక్స్లు, బెల్ట్,



మిగతా 2 లో

భూ కబ్జాలకు పాల్పడే సంస్కృతి

## తెలుగుదేశందే: గృహసారధుల కన్వీనర్



బట్టి సుబ్రహ్మణ్యం

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** భూ కబ్జాలకు పాల్పడి, పేద వర్గీయులైన ఎస్సీ భూములను ఆక్రమించుకుని పెత్తనం సాగిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు దెయ్యాలకు వేదాలు వల్లించినట్లు ధర్నాలకు సిద్ధపడటం ఎంతవరకు సమంజసం అని వెదురు కుప్పం మండల గృహసారధుల కన్వీనర్ బట్టి సుబ్రహ్మణ్యం విమర్శించారు. భూ పంపిణీ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల వారికి సాగు చేసుకుంటూ, తమ ఆధీనంలో ఉంచుకున్న ప్రభుత్వ భూములను రైతులకు పంపిణీ చేయడానికి జీర్ణించుకోలేని తెలుగుదేశం నాయకులు తమ ఉనికి కోసం ధర్నాలకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు.

తెలుగుదేశం పార్టీ నాయకులు జన్మభూమి కమిటీల పేరుతో ఒక్కొక్క పెన్షన్కు 2000 నుండి 3000 రూపాయలు, పేదవాడికి గృహము మంజూరు కావాలంటే పదివేల నుండి 20వేల రూపాయలు లంచాలు రూపంలో వసూలు చేసుకున్నారని దుయ్యబట్టారు. అటువంటి నాయకులు అటువంటి నాయకులు వైసిపి నాయకులు భూ దందాలకు పాల్పడుతున్నారని ఆరోపించడం సిగ్గుచేటని ఆయన అన్నారు. బ్రాహ్మణపల్లి పంచాయతీలో భూములకు రీ సర్వే నిర్వహించడం జరిగిందని అటువంటి వాటికి సెటిల్మెంట్ జరుగుతోందని ఆరోపించడం జనసేన పార్టీ కి తగదు అన్నారు. ఒక కంటెస్టెడ్ ఎమ్మెల్యేగా పోటీ చేసిన యుగంధర్ రెవెన్యూ పై అవగాహన లోపంతో విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. మండలంలో తెలుగుదేశం నాయకులు కాలువలు, గుట్టలు ను సైతం ఆక్రమించుకొని భూ దందాలకు పాల్పడుతున్నారని వీటినన్నిటిని బయటకు తీయనున్నట్లు ఆయన చెప్పారు 14 సంవత్సరాలు సీఎం హెూదాలో ఉన్న నారా చంద్రబాబు నాయుడు ఏనాడు భూ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టలేదని, వైయస్ రాజశేఖర్ రెడ్డి భూ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి పేదలకు భూములు పంచడం జరిగిందన్నారు. ఇదే రీతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భూ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి పేదలకు భూములు పంచి పెడుతున్నారని దీనిని జీర్ణించుకోలేని టిడిపి నాయకులు విమర్శలకు దిగుతున్నారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామి పార్టీలకు అతీతంగా అభివృద్ధికి పాటుపడుతున్నారని అటువంటి నాయకుని అడుగుజాడల్లో మండలంలోని వైసీపీ నాయకులు నడుస్తున్నారని దీనిని తెలుగుదేశం నాయకులు గ్రహించాలని కోరారు. ప్రజల మెప్పుకోసం ప్రజలను పక్కదారి పట్టించడం మానుకోవాలని తెలుగుదేశం నాయకులకు ఆయన సూచించారు.

### పాదయాత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి అవ్వాతాతలకు

# రూ.3 వేలు పెన్షన్

యూనిఫారం,బ్యాగ్,ఇంగ్లీష్ మీడియం విద్యా భోధన, 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్ తో ఉన్న ట్యాబ్ ల పంపిణీ, విదేశీ విద్యా దీవెన అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో మన బడి నాడు నేడు ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు,కార్పొరేట్ ఆసుపత్రికి దీటుగా పాఠశాలలు, ఆసుపత్రుల లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర లో మెడికల్ కళాశాలు,పరిశ్రమలు ఏర్పచేయడం జరిగిందని తెలిపారు. పేదల ఆరోగ్యం కోసం ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ.25 లక్షల వరకు ఉచితంగా వైద్యం పొందవచ్చునని తెలిపారు. 45 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల లోపు ఉన్న ఎస్సి,ఎస్టీ,బిసి,మైనారిటీల మహిళలకు సంవత్సరానికి రూ.18750, కాపు నేస్తం పథకం ద్వారా రూ.15 వేలు,అమ్మఒడి,పిన్షన్ల నేరుగా మహిళల బ్యాంక్ ఖాతాలకు జమచేయడం జరిగిందని తెలిపారు. కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా అర్హులైన వారి అందరికి గ్రామ/ వార్డు సచివాలయ ద్వారా సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని.పేద వాళ్లకోసం తపన పడి,వారి అభివృద్ధి చేయాలన్న ఆలోచించే వ్యక్తి జగన్మోహన్ రెడ్డిని,పేదల కులం,పేదల మతం, జగనన్న మతంని తెలిపారు.పేదల, మహిళల, రైతుల పక్షిపాత ప్రభుత్వమని, దేశంలో మూడు వేల పిన్షన్ ఇస్తున్న రాష్ట్ర ఏదైనా ఉందంటే అది మన రాష్ట్ర మని,దేశంలో ఎక్కువ మందికి పెన్షన్లు ఇస్తున్నది మన ప్రభుత్వమేనని తెలిపారు.2019 నుండి పాలసముద్రం మండలంలో 3835 మందికి నెలకు కోటి 15 లక్షల 5 వేలు ఖర్చు చేయడం జరుగుతుంది. మహిళ సంఘాలకు రుణమాఫీ,రైతు భరోషా,ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కి దక్కుతుందన్నారు,అవ్వ తాతల కు ప్రతి నెల 1 వ తేదీనే ఉదయం 6 గంటల కల్లా తలుపు తట్టి గుడ్ మార్నింగ్ చెప్పి వాలంటర్లు పెన్షన్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. పాలసముద్రం మండలంలో అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ ప్రభుత్వం ప్రజలకు మంచి చేసిందని గ్రహించి జగన్మోహన్ రెడ్డి ఆదరించాలన్నారు. మీ అందరి ఆశీస్సులు మీ మద్దతే నా బలంని,మీ అందరికి మంచి సేవ చేసే అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. అంతకు ముందు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేసి రూ.2750 నుండి రూ.3 వేలకు పెంచిన పెన్షన్లు లబ్దిదారులకు మరియు 8వ తరగతి చదివే పిల్లల కు టాప్ లు ఉప

## మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి పంపిణీ చేశారు. అంతకుముందు జడ్పీ హై స్కూల్ కు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి కి ప్రజలు జననీరాజనం పలికి పూల వర్షం కురిపించారు.తన పై ప్రజలు చూపించిన అభిమానానికి ముగ్దుడైన ఉప ముఖ్యమంత్రి ఆనందంతో కోలాటం ఆడి, జగనన్న పాటకు చిందులు వేశారు.ఈ సమావేశంలో తహశీల్దార్ బాబు, యం. పి.డి.ఓ,రామనాధ్ రెడ్డి , యం పి పి.శ్యామల, జడ్పీటిసి ప్రజా ప్రతినిధులు, కొత్త పెన్షన్లు మంజూరైన లబ్దిదారులు మండల స్థాయి అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ భూ పంపిణీని అరికట్టాలి-టిడిపి

నియోజక వర్గం అభివృద్ధి చెందలేదు అన్నారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ థామస్ వెదురుకుప్పంకు మంజూరైన డిగ్రీ కళాశాలకు భవన వసతి లేదని ధర్నా చేయడంతో నిధులు వచ్చాయని, అయినప్పటికీ నిర్మాణ పనులు జరగలేదన్నారు. మండలంలో రోడ్ల దుస్థితికి చేరుకున్నాయని, వాటిని బాగు చేయలేని పరిస్థితిలో వైసిపి ప్రభుత్వం ఉందని ఆయన ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వానికి నూకలు చెల్లాయని, రానున్నది రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వమని ఆయన అన్నారు. మండల స్థాయి అధికారులు గుర్తించి వైసిపి నాయకుల ఆగడాలను అరికట్టాలని, లేనియెడల డాక్టర్ థామస్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడించే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు హెచ్చరించారు. అనంతరం ఉపతహసిల్దారులు జయంత్ కుమార్, కోమలకు వినతి పత్రం అందించి ధర్నాను విరమించారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, గంగాధర్ నెల్లూరు జనసేన పార్టీ ఇంచార్జ్ యుగంధర్, జన సైనికులు పాల్గొన్నారు.

## వసతులు మెచ్చేలా... చదువులు నచ్చేలా..!

బీ.సీ.ఎల్ విద్యాసంస్థల చైర్మన్ బీసీ నాగరాజు తెలిపారు. కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ కు న్యాక్-ఏ గుర్తిపు కొరకు కృషిచేసిన ప్రిన్సిపాల్ డా .ఎస్.సుధాకరబాబు, కళాశాల న్యాక్ కోఆర్డినేటర్ మరియు వైస్ ప్రిన్సిపాల్ డా .ఎస్ .భాస్కరన్, ఆర్ డి డైరెక్టర్ డా .జీ.ఎన్ .కోదండరామయ్య, విభాగాధిపతులను, అధ్యాపకుల ను, విద్యార్థుల ను బి. సి.ఎన్ విద్యాసంస్థల చైర్మన్ బి.సి.నాగరాజు మరియు కళాశాల వైస్ చైర్మన్ డా .ఎన్. సునీల్ రాజ్ , సీఈఓ ఎన్. సాగరాజ్ అభినందించారు.

### ఏంటీఎస్ ఉపాధ్యాయుల జీతాల బిల్లులలో

## జాప్యం ఎందుకు?

కూడా సకాలంలో ట్రెజరీ అధికారులకు పంపాలన్నారు.మండలాలలో బిల్లులు తయారుచేసే ఉపాధ్యాయులు కూడా ఈ విషయమై తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఒక ట్రెజరీ పరిధిలోని కొన్ని మండలాలలో డిసెంబర్ 2023 జీతాలు బిల్లులు జనవరి ఒకటవ తేదీ 2024న జమ కాగా మిగిలిన మండలాల ఏంటీఎస్ ఉపాధ్యాయులకు నేటివరకు జమకాలేదన్నారు. ఈ వివక్ష ను సంభందిత అధికారులు నివారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ కోశాధికారి ఏ.ఆర్.కుమార్,పలమనేరు డివిజన్ ప్రధాన కార్యదర్శి పి.ఎఫ్.రోషన్ ఆలీఖాన్, ఉపాధ్యక్షులు రెడ్డి శంఖర్,కార్యదర్శులు కె.గిరిధర మూర్తి,సదాశివ వడయార్ తదితరులు వున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ తరపున 1998,2008 ఏంటీఎస్ ఉపాధ్యాయులుగా నియమించిన వారికి జీతాలు చెల్లింపులో ప్రతినెలా ఆలస్యం ఎందుకు అవుతుందోనని వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ చిత్తూరు జిల్లా గౌరవ సలహాదారు ఎన్.సోమచంద్రారెడ్డి సూటిగా ప్రశ్నించారు.ఇదే విషయమై శనివారం సాయంత్రం పలమనేరు ఎస్.టీ.ఓ.అధికారులను వైఎస్ఆర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఏంటిఎస్ ఉపాధ్యాయుల జీతాల చెల్లింపు విషయంలో కొన్ని మండలాల డ్రాయింగ్ అధికారులు వివక్ష చూపుతున్నారని,దీనిని నివారించి రెగ్యులర్ ఉపాధ్యాయులతో పాటు వీరి బిల్లులు కూడా సకాలంలో ట్రెజరీ అధికారులకు పంపాలన్నారు.మండలాలలో బిల్లులు తయారుచేసే ఉపాధ్యాయులు కూడా ఈ విషయమై తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఒక ట్రెజరీ పరిధిలోని కొన్ని మండలాలలో డిసెంబర్ 2023 జీతాలు బిల్లులు జనవరి ఒకటవ తేదీ 2024న జమ కాగా మిగిలిన మండలాల ఏంటీఎస్ ఉపాధ్యాయులకు నేటివరకు జమకాలేదన్నారు. ఈ వివక్ష ను సంభందిత అధికారులు నివారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ కోశాధికారి ఏ.ఆర్.కుమార్,పలమనేరు డివిజన్ ప్రధాన కార్యదర్శి పి.ఎఫ్.రోషన్ ఆలీఖాన్, ఉపాధ్యక్షులు రెడ్డి శంఖర్,కార్యదర్శులు కె.గిరిధర మూర్తి,సదాశివ వడయార్ తదితరులు వున్నారు.

## ఎంఈఓ చేతుల మీదుగా ఎస్టీయూ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ



**శాంతిపురం మేజర్ న్యూస్ :** ఎస్టీయూ ఆధ్వర్యంలో స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో శనివారం సాయంత్రం ఎస్టీయూ కు చెందిన 2024 డైరీ, క్యాలెండర్, ఎస్టీయూ 75 సంవత్సరాల వజ్రోత్సవ వేడుక గోడ పత్రికను మండల విద్యాశాఖాధికారి-2 చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ శాంతిపురం మండల అధ్యక్షుడు వెంకట్ కందల మాట్లాడుతూ ఎస్టీయూ ఎల్లవేళలా ఉపాధ్యాయుల పక్షాన నిలబడి సమస్యలను పరిష్కరించడానికి శాయశక్తులా కృషి చేస్తోందని ఉద్ఘాటించారు. అనంతరం మండల విద్యాశాఖాధికారి-2 గోవిందురాజులు కు ఎస్టీయూ నూతన డైరీ , క్యాలెండర్, అందించి ఆ శాఖ సభ్యులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ 2 గోవిందరాజులు మాట్లాడుతూ ఎస్టీయూ డైరీ అనుబంధం ఉపాధ్యాయుల సేవాపరమైన అంశాలపై చాలా మంచి పరిజ్ఞానం ఉపాధ్యాయులలో కల్పిస్తోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ మండల అధ్యక్షుడు వెంకట్ కందల , ప్రధాన కార్యదర్శి ప్రదీప్ సిపిఎస్ కన్వీనర్ ప్రహసిత్ , ప్రత్యేక ఆహ్వానితులు పూడి శ్రీనివాస్ యాదవ్ , గౌరవ అధ్యక్షులు రమణప్ప, నాగరాజు కార్యదర్శులు మోహన్ , జగదీష్ ,శివకుమార్ , రఘు రామ్ , ఆర్థిక కార్యదర్శి గిరి బాబు , మహిళా నాయకురాలు గాయత్రి , వాణి, రాధ, మంజుల, తేజస్విని, మహేశ్వరి, ఉషా రాణి, ముబారక్, నాగేంద్రి , సోనీ, పద్మావతి, గౌరీ, కస్తూరి, సీనియర్ ఉపాధ్యాయ నాయకులు రాధా కృష్ణ, ఆనంద్, గోపి, లక్ష్మీపతి , ప్రభాకర్, మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## 38వ రమ్యానంద భారతి జన్మదిన వేడుకలు

### మహిళా శక్తి మహాశక్తిబీ తిరుపతి డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి



**రామచంద్రపురం మేజర్ న్యూస్** మహిళా శక్తి మహాశక్తి అని తిరుపతి డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి అన్నారు. శనివారం రామచంద్రపురం మండలంలోని రాయల చెరువు కట్ట పైన ఉన్న శ్రీ శక్తి పీఠంలో మాతాజీ రమ్యానంద భారతి 38వ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని నిర్వహించిన సుహాసిని పూజ లో ఆమె పాల్గొన్నారు. శ్రీ శక్తి పీఠంలో వ్యవస్థాపకులు శ్రీ సిద్దేశ్వర నంద స్వాములవారిని ఆశీర్వాదం పొందారు. అనంతరం ఆమెను పూర్ణకుంభంతో వేదమంత్రాలు నడుమ స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పరమ పవిత్రమైన శ్రీ శక్తి పీఠం ఆలయ నీ మన ప్రాంతంలో స్థాపించడం మన అదృష్టం అన్నారు. లోక క్షేమాల శ్రీ శక్తి పీఠంలో ఎన్నో యోగాలు ప్రత్యేక పూజలు జరుగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోని శ్రీ శక్తి పీఠం నిర్వాహకులు శ్రీకాంత్, ముని కృష్ణయ్య, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ శక్తి జీవన విధానానికి మన సంస్కృతి సాంప్రదాయాలు ఆదర్శం: డాక్టర్ కే హరినాద్ రెడ్డి



**రామచంద్రపురం మేజర్ న్యూస్ :** మన సంస్కృతి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కుప్పం బాదురు గ్రామంలోని బీసీ హాస్టల్ లోని 60 మంది బాలికలకు 2 నెలలకు సరిపడే సానిటరీ నాప్కిన్స్ అందించి,వారి వ్యక్తి గత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి, ఫౌండర్ చైర్మన్ డా. కె హరినాథరెడ్డి మాట్లాడుతూ స్త్రీ శక్తి జీవన విధానానికి,మన సంస్కృతి సంప్రదాయాలకు ఆదర్శం.విద్యార్థినిలు బాగా చదువుకొని ఆర్థికంగా ఎదిగి, కుటుంబానికి అండగా వుంటూ,సమాజం లో మంచి పేరు గడించి,దేశ అభివృద్ధి లో కీలక భూమిక పోషించాలి అన్నారు.
బీజేపీ మహిళా మోర్చా సోషల్ మీడియా కో కన్వీనర్, ట్రస్టు ప్రతినిధి తేజోవతి మాట్లాడుతూ "యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవత!" స్త్రీ ఎక్కడైతే పూజింపబడుతుందో అక్కడే సకల దేవతలు నివసిస్తారు కాబట్టి మహిళలు ఆరోగ్యంగా సంతోషంగా అభివృద్ధి రంగంలో దూసుకెళ్తే ఆ గ్రామం ఆ రాష్ట్రం ఆదేశం అన్నింటిలో ముందుంటుంది అన్నారు.బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ అన్ని రంగాలలో దూసుకెళ్తూ సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని అన్నారు. అలాగే బాల బాలికలు మహిళల సాధికారత కోసం గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్నటువంటి అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధిని అందిపుచ్చుకొని మహిళలందరూ భారతదేశ అభివృద్ధిలో కీలక భూమి పోషించాలి ప్రపంచ దేశాలకు భారతదేశం యొక్క విశిష్టత తెలియజేయడంలో మనమందరం భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ నజీనా, సిబ్బంది , విద్యార్థినీలు, తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర భవిష్యత్తు కాపాడేది టిడిపి

### టిడిపి సత్యవేడు ఇంచార్జి డాక్టర్ హెలెన్

**సత్యవేడు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర భవిష్యత్తును కాపాడేది తెలుగుదేశం పార్టీనే అని అందుకే తెలుగుదేశం పార్టీ ఆశయాలనుని ప్రతి ఇంటికి చేర్చాలని సత్యవేడు టీడీపీ ఇంచార్జి డాక్టర్ హెలెన్ అన్నారు.ఇందుకు క్రియాశీలక సభ్యులు,ముఖ్యంగా యువత గట్టిగా కృషి చేయాలని తెలియజేశారు.పార్టీ కోసం కష్టపడిన ప్రతిఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామని నారా చంద్రబాబు నాయుడు చెప్పే విషయంను తెలియజేశారు.క్లస్టర్ ఇంచార్జిలు పూర్తి బాధ్యత వహించాలని,మండల ముఖ్య నాయకులు,ప్రజల్లోకి చంద్రబాబు ఆశయాలను,"సూపర్ 6",టీడీపీ సైకిల్ గుర్తుకు ప్రతి ఒక్కరూ ఓటు వేసి,టీడీపీని విజయపథంలో నడిపేందుకు,టీడీపీ తలపెట్టిన ప్రతి కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని టీడీపీ శ్రేణులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపి శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రతి ఆడపడుచు జగనన్నను ఆశీర్వదించండి

### - జిల్లా కార్యవర్గ సభ్యుడు దూది మోహన్

**పెనుమూరు, మేజర్న్యూస్:**
ప్రతి కుటుంబంలోని ఆడుపడుచు మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మోహన్ కోరారు. శనివారం పెనుమూరు మండలంలోని చీప్పొరపల్లి పంచాయతీలో పెంచిన 3000 రూపాయల పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు వచ్చిన మాట ప్రకారం 2000 రూపాయల నుండి 3000 రూపాయల వరకు పెన్షన్ పెంచుతూ అవ్వ తాతలకు వికలాంగులకు వితంతువులకు భరోసా కల్పిస్తూ ఒకరిని ఆదుకుంటున్న ఏకైక నాయకుడు ఒక జగన్మోహన్ రెడ్డి అని వారు కొనియాడారు. అనంతరం చీప్పొరపల్లి పంచాయతీలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మండల విజయ్ కుమార్ రెడ్డి, సేవాదళ్ సభ్యుడు మునీంద్ర, స్థానిక సర్పంచ్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకట్రామయ్య చెరువు దురాక్రమణ పై స్పందించిన అధికారులు

**కుప్పం, మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద రోడ్డు పక్కన దురాక్రమనకు గురైన ప్రభుత్వ స్థలాన్ని రెవెన్యూ అధికారులు గుర్తించి ప్రభుత్వ స్థలం అంటూ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. వెంకట్రామయ్య చెరువుకు సంబంధించిన స్థలాన్ని గుర్తు తెలియని వ్యక్తులు చదును చేసిన నేపథ్యంలో శనివారం రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.

## ఎమ్మెల్సీ మాట వినలేదని సర్దార్‌కు పింఛన్ కట్

**-పింఛన్ తీసివేసినందు వల్ల బాధతో సర్దార్ మృతి**

**- కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ బాషా**



**కుప్పం, మేజర్ న్యూస్:** ముస్లింల సంక్షేమం అని మాయమాటలు చెప్పి అర్హులైన ముస్లింల పెన్షన్లు తీసివేస్తున్నారని గాజుల ఖాదర్ భాష ఆవేదన వ్యక్తం చేశారు.టీడీపీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ..పది ఏళు గా వస్తున్న పెన్షన్ను స్థానిక ఎమ్మెల్సీ భరత్ వారి నాయకుల మాటలు వినలేదని హఠాత్తుగా పెన్షన్ తీసివేసి సర్దార్ సబ్ మృతికి కారణమయ్యారని చెప్పారు.లక్ష మెజార్టీతో టిడిపి గెలుస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు జాకీర్ క్లస్టర్ ఇంచార్జ్ రఫీక్ పాల్గొన్నారు.

## బిజేపి శ్రేణులు ఎన్నికలకు సిద్దంగా ఉండాలి

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో కుప్పం అసెంబ్లీ ఇంచార్జ్ డాక్టర్ జి.శివ శంకర్ ఆధ్వర్యంలో కుప్పం నాలుగు మండలాలకు సంబంధించి అధ్యక్షులు పదాధికారులు మోర్చా నాయకులు యువ నాయకులు అందరితో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో రానున్న ఎన్నికలలో ఎలా పాల్గొనాలి.. ఎన్నికలను ఉద్దేశించి చర్చించడం జరిగిందని తెలిపారు. ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఎస్ తులసి నాథ్, కుప్పం మండల అధ్యక్షులు వడివేలు,గుడిపల్లి మండల అధ్యక్షులు రామచంద్రుడు, శాంతిపురం మండల అధ్యక్షులు కాశీనాథ్, రామకుప్ప మండల అధ్యక్షుడు వెంకటేష్, ఓబీసీ మోక్ష జిల్లా నాయకులు గజేంద్ర ,కుప్పం యువ నాయకులు ఇంద్రన్ , శక్తి వేలు గురుస్వామి మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తునా పాల్గొన్నారు.

## పింఛన్ల పెంపు నిర్ణయం చారిత్రాత్మకం

**- ఎమ్మెల్సీ కె.ఆర్.జె భరత్**



**కుప్పం,మేజర్ న్యూస్:** పేదలకు సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే ఏపీ ఆదర్శంగా మారిందని, సీఎం జగనన్న ఇచ్చిన మాటకు కట్టుబడి కులం, మతం, ప్రాంతం, వర్గం చూడకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, సామాజిక భద్రతా పింఛన్ల పెంపుదల చారిత్రాత్మక నిర్ణయమని ఎమ్మెల్సీ, కుప్పం నియోజకవర్గ వై.కా.పా ఇంచార్జి వర్యులు కె.ఆర్.జె భరత్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈ జనవరి మాసం రూ.3,000లకు పెంచిన సామాజిక భద్రతా పింఛన్లను కె.ఆర్.జె భరత్ శనివారం లబ్ధిదారులకు అందజేశారు. కుప్పం పట్టణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల నుంచి అనూహ్య స్పందన లభించింది. పెంచిన పింఛన్ల సొమ్ము అందజేసేందుకు వచ్చిన ఎమ్మెల్సీ కె.ఆర్.జె.భరత్ ,ఎంపీ రెడ్డప్ప ,జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు గార్లకి ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు.ఈ సంధర్బంగా ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ..ఏపీ రాష్ట్రవ్యాప్తంగా 66.34 లక్షల మందికి పెన్షన్‌ల కోసం దాదాపుగా నెలకు రూ.2వేల కోట్లను చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు.పెన్షన్లను క్రమానుగుణంగా రూ. 3000 వరకూ పెంచుకుంటూ పోతామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలు, అన్నదమ్ములకు బాసటగా ప్రేమతో జగనన్న ప్రభుత్వం మరింత పెంచి ఇస్తున్న వైఎస్సార్ పెన్షన్ కానుకలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఎన్.రెడ్డప్ప ,జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ సుధీర్, రేస్కో ఛైర్మన్ సెందిల్ కుమార్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ విద్యాసాగర్, ఎం.పీ.పీ కుమారి అశ్విని, జెడ్పిటిసి శరవణ, స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులకు ముందుకు వస్తున్న కార్పొరేటర్లు, ఎన్జీవోలు, యువత

**- నగర కమీషనర్ డా జె అరుణ**



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** నగరంలో పారిశుద్ధ్యం మెరుగుపరచడానికి "మేము సైతం " అంటూ కార్పొరేటర్లు, ఎన్జీవో సభ్యులు, యువత ముందుకు వచ్చి పనులు చేశారు. మున్సిపల్ అవుట్సోర్సింగ్ కార్మికుల సమ్మె నేపథ్యంలో నగరంలో పారిశుద్ధ్య నిర్వహణకు తమ వంతు సహకారం అందించాలని నగర కమిషనర్ డా. జె అరుణ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం కమిషనర్ స్వయంగా చీపురు పట్టి వీధులను శుభ్రం చేస్తు యువత, ఎన్జీవోలు, మహిళలు, వార్డు కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కమిషనర్ పిలుపుతో శనివారం పలువురు కార్పొరేటర్లు, ఎన్జీవో సభ్యులు, యువత ముందుకు వచ్చి పారిశుధ్య పనులు నిర్వహించారు. నగర పరిధిలో పెనుమూరు క్రాస్ ప్రాంతంలో స్థానిక కార్పొరేటర్ ఆర్.జీ. శ్రీకాంత్, స్థానిక ప్రముఖులు శివకుమార్, చెన్నకేశవరెడ్డి లు చీపురుతో వీధులను శుభ్రం చేశారు. 43వ వార్డులో స్థానిక కార్పొరేటర్ వెంకటరమణ చీపురు పట్టి వీధులను శుభ్రం చేశారు. వ్యర్థాలను లోడింగ్ చేశారు.42వ వార్డులో కార్పొరేటర్ శశి కుమార్, స్థానిక యూత్ సభ్యులతో కలిసి కాలువలు, వీధులను శుభ్రం చేశారు. సీప్యాక్ స్వచ్ఛంద సభ్యులు రాంబాబు 29వ వార్డులో మురుగునీటి కాలువను శుభ్రం చేశారు. ఐహెచ్ఆర్పీసీ ఆధ్వర్యంలో శోభారాణి, సభ్యులు చర్చి వీధిలో పారిశుధ్య పనులు నిర్వహించారు. 22వ వార్డులో స్థానిక ముత్యాలమ్మ గుడి ప్రాంతాన్ని అయ్యప్ప మాల ధరించిన స్వాములు శుభ్రం చేశారు.

## బాలికలు చట్టాలుపై అవగాహన



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తి పట్నంలో కాసగార్డెన్ లో అంబేద్కర్ గురుకుల పాఠశాలలో చట్టాలుపై అవగాహన కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్, సీనియర్ న్యాయ వాదులు మల్లికార్జునయ్య, శ్రీరామ్ రాజేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ మానవ అక్రమణ రవాణా, బాలికలకు వర్తించు చట్టాలపై, బాల్య వివాహాలు నిర్ములన చట్టం, సమాచార హక్కు చట్టం, లీగల్ సర్వీస్ చట్టాలు మొదలైన వాటిపై అవగాహన కల్పించారు, లైంగిక వేదింపుల నిర్ములన బాల్య వివాహాలు నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి అని కోరారు. న్యాయ ఉచిత సలహాల కోసం 15100 కి సంప్రదించాలని తెలిపారు.

## ప్రజలందరూ కాంగ్రెస్ వైపే మొగ్గు

**- కర్ణాటక మంత్రి కే.హెచ్.మునియప్ప**



**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:** 2024 ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో హస్తగతంతో అధికారాన్ని చేపట్టడం ఖాయమని కర్ణాటక రాష్ట్ర సివిల్ సప్లై, ఫుడ్ అండ్ కన్స్యూమర్ ఎఫైర్స్ శాఖ మంత్రి కేహెచ్ మునియప్ప జోస్యం చెప్పారు. ఏపీ ప్రజల్లో మార్పు వచ్చిందని, ఆ మార్పు కాంగ్రెస్ వైపే ఉందన్నారు. కర్ణాటక మంత్రి కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారి దర్శనార్థం తిరుమలకు చేరుకున్నారు. తిరుమల చేరుకున్న మంత్రికి ఏపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌడపేర చిట్టిబాబు సాధరంగా ఆహ్వానం పలికి స్వామివారి దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మునియప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని, నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియా గాంధీ, నాయకుడు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల సారధ్యంలో పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి అవసరమైన కృషి చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిల సైతం కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరిగిందన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీకి శుభ పరిణామమన్నారు. శ్రీవేంకటేశ్వరుని ఆశీస్సులతో 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తధ్యమని జోస్యం చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి మునియప్ప దంపతులను ఘనంగా సన్మానించారు.

## జాతీయ స్థాయి ఒలింపియాడ్ పరీక్షలలో శ్రీ చైతన్య విద్యార్థులు ప్రభంజనం



**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ధర్మ రాజుల స్వామి గుడి ఎదురుగా ఉన్న శ్రీచైతన్య పాఠశాల బ్రాంచ్ -3 విద్యార్థులు జాతీయ స్థాయిలో జరిగిన ఒలింపియాడ్ పరీక్షలలో మంచి ఫలితాలతో ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా సురేష్ ఎజిఎం మాట్లాడుతూ పోటీ పరీక్ష ఏదైనా ఫలితాలల్లో శ్రీ చైతన్య విద్యార్థులకు మరెవ్వరూ సాటి రాలేరని తెలియజేసి విద్యార్థులను అభినందించడం జరిగింది. పై కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రమణ మాట్లాడుతూ గత నెలలో జరిగిన పరీక్షలో మా బ్రాంచ్ నుండి 167 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో 163 మంది విద్యార్థులు లెవెల్ -2కి అర్హత సాధించడం చాలా గర్వకారణంగా ఉందని తెలిపి పోటీ పరీక్షలలోనే కాకుండా ఆట,పాటలలో కూడా ఆల్ రౌండ్ డెవలప్మెంట్ తో శ్రీ చైతన్య సంస్థ ఎందరికో ఆదర్శంగా నిలుస్తుందని తెలిపి విద్యార్థులను అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ శ్రీ కేదార్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## వైస్ చైర్మన్ హఫీజ్ చొరవతో బెంగళూరు ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందించిన వలంటీర్

**- 9వ వార్డులో 7 కొత్త పెన్షన్లను పంపిణీ**



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మునిసిపాలిటీ 9వ వార్డు మోడల్ కాలనీ నందు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన పెన్షన్ కానుక 3000 వేలుకు పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేయడం చరిత్రాత్మకం అని 9వ వార్డు కౌన్సిలర్, వైస్ చైర్మన్ ఎస్.డీ .హఫీజ్ తెలిపారు. అలాగే 7 కొత్త పెన్షన్లను పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెన్షన్ దారులు, వాలంటీర్లు పాల్గొన్నారు. అలాగే 9వ వార్డుకు సంబందించిన చౌడప్ప అనారోగ్యంతో బెంగళూరు హాస్పిటల్ లో చికిస్తా పొందుతూ 2 రోజుల క్రితం డిశ్చార్జ్ అయ్యి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు.అతనికి 9వ వార్డు వాలంటీర్లు విజయశాంతి, రాధమ్మ బెంగళూరు కు వెళ్లి పెన్షన్ అందించడం జరిగిందనీ తెలిపారు.

## ఒలంపియాడ్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరిలో ఉన్న శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు ఒలం పీయాడ్ పరీక్షలలో విజయ విభజన సృష్టించారని ప్రిన్సిపల్ జమీల్ భాష తెలిపారు డిసెంబర్ లో నిర్వహించిన లెవెల్ వన్ పరీక్షకు 318 మంది విద్యార్థులు హాజరు కాగా 20021 మంది విద్యార్థులు సెకండ్ లెవెల్ కు అర్హత సాధించారని చెప్పారు. ఏ పీ ఎస్ ఓ కు 18 మంది, ఈ టి ఎస్ ఓ కు 57 మంది, జిటిఎస్ ఓకు 25 మంది, ఎం టి ఎస్ ఓకు 62 మంది, ఎస్ టి ఎస్ ఓ కు 59 మంది విద్యార్థులు లెవెల్ 2 కు అర్హత సాధించారు. ఎంపికైన 221 మంది విద్యార్థులను శ్రీ చైతన్య టెక్నో విద్యాసంస్థల ఏజీఎం సురేష్ అభినందించారు. పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి కూడా ఉన్నతమైన స్థాయికి చేరుకోవాలని ఒలం పీయాడ్ లాంటి పరీక్షలు రాయడం అవసరమన్నారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ జమీల్ బాషా, టీం విజయకుమార్ ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది అభినందించారు.

## ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్

**- పెన్షన్ల పెంపు కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు జనార్ధన్ వెల్లడి**



**గుడిపాల, మేజర్ న్యూస్:** గుడిపాల మండల కేంద్రంలో 197 రామాపురం సచివాలయం నందు సర్పంచ్ జనార్ధన్ ఆధ్వర్యంలో నూతన పెన్షన్ల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని తెలిపారు. మాట ఇచ్చిన ప్రకారం అవ్వ,తాతలకు,3000 పించను ఇచ్చాడు. దేశంలోనే అత్యధికంగా పింఛన్లు ఇచ్చే రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్ కావడం గర్వకారణంగా ఉందని ఆయన తెలిపారు. అవ్వ తాతల ముఖంలో చిరునవ్వు చూడడమే జగన్మోహన్ రెడ్డి ఆశయమని ఆయన తెలిపారు .అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు పంపిణీ చేయడమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన సూచించారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రతి పేదవాడు ఆర్థికంగా ప్రభుత్వ ముఖ్య ఆశయమని ప్రజలకు సూచించారు. 2024 వచ్చే ఎన్నికల్లోనే మళ్లీ జగన్మోహన్ రెడ్డి ఆశీర్వదించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు జనార్ధన్, విఆర్ఓ రాజారావు, మహిళా పోలీసులు, వాలంటరీలు, సచివాలయాల సిబ్బంది, వైసీపీ కార్యకర్త కుమార్, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 2 పై మండిపడుతున్న అంగన్వాడీలు

**- జీతభత్యాలు పెంచమంటే ఎస్మా ప్రయోగిస్తారా..**

**- నల్ల రిబ్బన్లు కట్టుకొని మోకాళ్లపై నిరసన తెలిపిన అంగన్వాడీలు**



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** అంగన్వాడీలు చేస్తున్న సమ్మె 26వ రోజుకు చేరింది. అంగన్వాడి నిరవధిక సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 2 జారీ చేయటంపై అంగన్వాడిలు మండిపడుతున్నారు. జీతభత్యాలు పెంచమని న్యాయమైన డిమాండ్ చేస్తుంటే ఎస్మా ప్రయోగించడంపై తీవ్రంగా విమర్శలు గుప్పిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులకు లొంగేది లేదని చావో రేవో తేల్చుకుంటావని పొన్నారు అంగన్వాడిలు శనివారం చంద్రగిరి పట్టణంలో నల్ల రిబ్బన్లు కట్టుకొని మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ సంఘాల నాయకురాళ్ళు ప్రియదర్శిని, వాణిశ్రీ, నాగరాజ, సుభాషిని, హరిత , సిపిఎం నాయకురాలు లక్ష్మి పాల్గొన్నారు.

# చిత్తూరు పార్లమెంట్ క్రిష్టియన్ సెల్ అధ్యక్షులుగా మేషాక్

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు అచ్చమ్మనాయుడుల ఆదేశాల మేరకు చిత్తూరు పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ కమిటీని శనివారం ప్రకటించారు. ఇందులో చిత్తూరు పార్లమెంట్ క్రిష్టియన్ సెల్ అధ్యక్షులుగా మేషాక్‌ను నియమిస్తూ జిల్లా టీడీపీ అధ్యక్షులు పులివర్తి నాని, ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్‌ల ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా మేషాక్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టీడీపీ గెలుపుకు విశేషంగా కృషి చేస్తానని నాపై ఎంతో నమ్మకం ఉంచి నా సేవలను పార్టీలో గుర్తించి నాకు చిత్తూరు పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర పార్టీ నాయకులు, మండల పార్టీ నాయకులకు ఈ సందదర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి పేద వాడి సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

**- ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలో సేవలులి డాక్టర్ రష్మిత**

**గుడిపాల, మేజర్ న్యూస్:** గుడిపాల మండల కేంద్రంలో చింత గుంటూరు గ్రామ పరిధిలో ఈరోజు ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు డాక్టర్ రష్మిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రష్మిత మాట్లాడుతూ ప్రతి పేదవాడు ఆరోగ్యమే ఉండటమే జగన్ ప్రభుత్వ కర్తవ్యమని డాక్టర్ రశ్మిత తెలిపారు. సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఎవరికైనా జ్వరం, దగ్గు తలనొప్పి, విరోచనాలు, మొదలైన సమస్యలు ఉంటే వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. నీటిని నిల్వ ఉండకుండా చూడాలని నీటిని నిల్వ ఉంచితే దోమల ద్వారా మలేరియా వ్యాధి సోకుతుందని ఆమె ప్రజలకు సూచించారు. ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడు ఆరోగ్యంగా ఉండడమే జగన్మోహన్ రెడ్డి ఆశయమని ఆమె తెలిపారు. మంచాన బారిన పడిన రోగులను తమ ఇంటి వద్దకే డాక్టర్ బృందంతో పరీక్షలు నిర్వహించి తగిన మందులను ఇవ్వడం జరుగుతుందన్నారు .కంటి సమస్యలు ఉంటే కంటి పరీక్షల ద్వారా పరీక్షించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు75మంది ఓపి ద్వారా పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ రష్మిత,శాంత కుమారి, ప్రియాంక, యమునా, సుచిత, 104 ప్రవీణ్ సిబ్బంది ,రోగులు పాల్గొన్నారు.



# సెక్టోరియల్ అధికారులు అత్యంత బాధ్యతగా వ్యవహరించాలి

**- ఓటర్ల అవగాహన కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలి - జిల్లా రెవిన్యూ అధికారి రాజశేఖర్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు సెక్టోరియల్ అధికారులు అత్యంత బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్. రాజశేఖర్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్ లో ఆర్డీవోలు, మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్టోరియల్ అధికారుల విధులు వారికి శిక్షణ ఇచ్చే విధానంపై డి ఆర్ ఓ మాట్లాడుతూ ఈనెల 9, 10 తేదీలలో రాష్ట్రస్థాయిలో కేంద్ర ఎన్నికల అధికారుల సమావేశం ఉంటుందని ఆ తర్వాత 22న ఓటర్ల జాబితా విడుదల చేయడం జరుగుతుందని సెక్టోరియల్ అధికారులు, బి ఎల్ ఓ లు ఎన్నికల నియయావళి కి సంబంధించి పలు చర్యలు చేపట్టాల్సి ఉంటుందనన్నారు..క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులకు సంబంధించి క్షేత్రస్థాయిలో బిఎల్ఓ లపాత్ర అత్యంత ప్రధానమైనదని, రానున్న కాలంలో పోలింగ్ కేంద్రాలలో కావాల్సిన మౌలిక వసతుల విషయంలో నివేదికలు చాలా అవసరమని అదే విధంగా సెక్టోరియల్ అధికారులు కూడా క్షేత్రస్థాయిలో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించి కావాల్సిన ఏర్పాట్లను పరిశీలించుకోవాలని పోలింగ్ కేంద్రాలను మ్యాపింగ్ చేసుకొని కమ్యూనికేషన్ వ్యవస్థ, పోలీసులతో కలిసి శాంతి భద్రతలకు సంబంధించి, ఆసుపత్రి సౌకర్యం లాంటివి పరిశీలించుకోవాలని మొబైల్ ఇంటర్నెట్ పనికి పరిశీలించుకోవాలని సమస్యాత్మక ప్రాంతాలు ఉన్నపోలింగ్ కేంద్రాలను పరిశీలించి ప్రత్యేక భద్రత కోసం పై అధికారులకు నివేదికలను సమర్పించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈవీఎంల అవగాహన ద్వారా ఓటింగ్ శాతం పెరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. ఓటర్ స్లిప్పులు అందకుంటే పోలింగ్ కేంద్రాల వద్ద బి ఎల్ ఓ ఉండేటట్లు చూడాలని అన్నారు. ఈవీఎంలు పోలింగ్ కేంద్రానికి వచ్చిన తర్వాత ఈవీఎం వారు సూచించిన విధంగా కనెక్ట్ చేసుకొని పోలింగ్కు ముందుగా పరిశీలించుకోవాలని అన్నారు. అదేవిధంగా ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఇవ్వాల్సిన నివేదికలను సకాలంలో ఇచ్చేటట్లు చూడాలని ఆయన అన్నారు. మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్ కు డిఆర్ఓ తో పాటు నగరి ఆర్డిఓ సృజన, చిత్తూరు ఏఎస్ఓ సుందర్ రాజన్ లు శిక్షణ ఇవ్వగా పలమనేరు ఆర్డిఓ మనోజ్ కుమార్ రెడ్డి, కుప్పం ఆర్డీఓ శ్రీనివాసులు, ఎన్నికల సిబ్బంది మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

# అంగన్వాడీలపై ఎస్మా చట్టం ప్రయోగం చట్టవిరుద్ధం!

**- నిరసనగా నల్ల రిబ్బన్లతో జీవోను తగలబెట్టిన అంగన్వాడీలు**

**పిచ్చాటూరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమ్మెపై ప్రయోగించిన ఎస్మా చట్టం చట్ట విరుద్ధమైనదని సిఐటియు నాయకులు నాగరాజు అంగన్వాడి యూనియన్ నాయకులు ఇంద్రాణి రాజేశ్వరిలు తెలిపారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకపోగా దుర్మార్గంగా ఎ.స్మా చట్టాన్ని ప్రయోగించడం దారుణం అన్నారు. చేతగాని ప్రభుత్వాలు ఇలా దౌర్జన్యంగా చట్టాన్ని అడ్డం పెట్టుకొని పరిపాలిస్తారని వారు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఎస్మా ఉత్తర్వులను తగలబెడుతూ నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్మాస్టర్ అని అడ్డం పెట్టుకొని గతంలో ప్రభుత్వాలు అనేక సందర్భాల్లో ప్రయోగించి బంగపడిన విషయాన్ని సందర్భంగా వారు గుర్తు చేశారు. తక్షణమే ప్రభుత్వం అంగన్వాడీ సమస్యలు పరిష్కరించి ఎస్మా చట్టాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిఐటియు నాయకులు శ్రీవాణి పూర్ణమ్మ ప్రమీల కృష్ణవేణి శ్రీదేవి నాగభూషణమ్మ సఫియా పిచ్చా టూరు ప్రాజెక్టులోని అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ అందరూ పాల్గొన్నారు.

# బొజ్జల కుటుంబాన్ని ఆదరించండి - బొజ్జల రిషితా రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం 9 వవార్డు ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుండి పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, క్లస్టర్ మిన్నల్ రవి, మాజీ కౌన్సిలర్ సుప్రజ, కరీం, పండు ఆధ్వర్యంలో ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికలల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్ధించారు. బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారానికి శ్రీకాళహస్తి 9వ వార్డు ప్రజలు నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నరు.

# ఎస్ టి యు డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మండల విద్యాశాఖ అధికారులు శనివారం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రం వద్ద నూతన సంవత్సరఎస్టియు డైరీ క్యాలెండర్ ను మండల విద్యాశాఖ అధికారులు ఆవిష్కరణ చేశారు. ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు హేమచంద్ర రెడ్డి మాట్లాడుతూ సమస్యలపై పోరాటంలో ఎస్టీయూ ముందు ఉంటుందని ఒకరితో ప్రారంభమైన ఎస్ టి యు ఈరోజు వేలాదిమంది కార్యకర్తలతో వజ్రోత్సవం జరుపుకుంటుందని తెలియజేశారు. మండల విద్యాశాఖ అధికారి 1విజయ్ కుమార్ మాట్లాడుతూ సంఘాలు విద్యాభివృద్ధికి తోడ్పడాలని తెలియజేశారు. మండల విద్యాశాఖ అధికారి 2 మనోజ్ కుమార్ మాట్లాడుతూ మండలంలో సంఘాలు సంఘటతంగా పనిచేసే మండలాన్ని జిల్లాలో అగ్రగామిగా నిలపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగిరి డివిజన్ కన్వీనర్ యువరాజు మండల అధ్యక్షులు నాగేందర్ రాజు ప్రధాన కార్యదర్శి రంజిత్ కుమార్ జిల్లా నాయకులు ఆటోకారు చంద్రశేఖర్ వెంకటేశులు సర్దార్ కార్తీక్ అకారి బాబు మోహన్ మురళి శివాజీ గురవయ్య దామునందగోపాల్ రఘురామకృష్ణ అమర్నాథ్ నరేష్ పొన్ను రంగం ఈశ్వరయ్య సునీత నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# శివనామ సంకీర్తనలలో నిత్య భజనలకు అవకాశం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో అన్నమయ్య జానపద కళాక్షేత్రం ఆధ్వర్యంలో 24 గంటలు శివనామ సంకీర్తనలలో నిత్య భజనలు కోలాటం బృందాలు, పండరీ భజన బృందాలు, బృందావనం భజన బృందాలు, ఇలా ఎన్నో రకాలు భజన బృందాలు భక్తిభావంతో భజనలు ఏర్పాటు చేయవలసిందిగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులుని అన్నమయ్య జానపద కళాక్షేత్రం సభ్యులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ అన్నమయ్య జానపద కళాక్షేత్రం ఆధ్వర్యంలో 24 గంటలు శివనామ సంకీర్తనలలో నిత్య భజనల కోలాటం బృందాలు, పండరీభజన బృందాలు, బృందావనం భజన బృందాలు వున్నారు. జిల్లా కన్వీనర్ సంక్రాంతి వెంకటయ్య, రాష్ట్ర కార్యదర్శి బంగారు మురళి, పుల్లయ్య, పసలు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ నాయకులపై మండిపడ్డ దళిత సంఘం నాయకులు, కార్యకర్తలు



**పాకాల, మేజర్ న్యూస్:** పాకాల మండలం నందు తెలుగుదేశం పార్టీ చంద్రగిరి నియోజక వర్గ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహిం చరు .పాకాల ఎస్సీ సెల్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు పాటూరు మోహన్ మాట్లాడుతూ ఎప్పుడూ లేనివిధంగా ప్రశాంతంగా ఉన్న పాకాల మండలంలో దళిత వాడల్ని టార్గెట్ చేసిన .ఈ వైసీపీ ప్రభుత్వం లో ముఖ్యంగా చంద్రగిరి నియోజకవర్గంలో తన స్వార్ధ ప్రయోజనాల కోసం దళితులకు కండువాలు కప్పి కలహాలను గ్రామస్థాయిలో ప్రోత్సహిస్తున్నరని త్రీ వంగా ఖండిచిన పాటూరు మోహన. అధికార బలంతో అధికారులను అడ్డంపెట్టి సంఘమిత్రాలు, ఫీల్డ్ అసిస్టెంట్లు,వాలంటీర్ల ద్వారా గ్రామాల్లో అభం శుభం తెలియని అమాయకులను కండువాలు కప్పి పార్టీలో చేరకపోతే మీకు వచ్చే ప్రభుత్వ సంక్షేమ పథకాలను తీసి వేస్తామని బెదిరిస్తున్న వైనం.మాలో మాకే కలహాల సృష్టిస్తున్న అధికారా పార్టీ పై తీవ్రంగా ఖండించిన దళిత సంఘం నాయకులు. ఇప్పటికైనా దాడులు మానుకోక పోతే అధికారుల,నాయకులు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని తెలిపిన దళిత సంఘం నాయకులు, కార్యకర్తలు హెచ్చరించారు.

# ఫించన్లు పంపిణీ చేయక పోవడం బాధాకరం

**- తెలుగుదేశం బీసీ నేత కన్నావరం హరిబాబు**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో సామాజిక భద్రత ఫించన్లు సకాలంలో పంపిణీ చేయక పోవడం బాధాకరమని తెలుగుదేశం పార్టీ గాండ్ల, తెలికుల రాష్ట్ర సాధికారిక కమిటీ సభ్యులు కన్నావరం హరిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెలలో ఇప్పటికే ఆరు రోజులు గడచి పోయినా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో లబ్దిదారులకు సామాజిక భద్రత ఫించన్లు పంపిణీ చేయలేదన్నారు. ఈ కారణంగా వృద్ధులు, వితంతువులు, ప్రత్యేక ప్రతిభావంతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. చాలా మంది ఫించను సొమ్ముతో జీవనం గడుపుతున్నారని కన్నావరం హరిబాబు తెలిపారు. ఇలాంటి వారికి సకాలంలో ఫించను అందించక పోతే వారి జీవనం ఎలా గడవాలని ఆయన ప్రశ్నించారు. శ్రీకాళహస్తిలో శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి అందుబాటులో లేరనే సాకుతో ఫించన్లు పంపిణీ ఆలస్యం చేయడం న్యాయం కాదన్నారు. సామాజిక భద్రత ఫించను కూడా రాజకీయ ప్రచారానికి వాడుకోవడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల ముందు ఫించను పెంచి తామేదో గొప్ప పని చేసినట్లు అధికార పార్టీ నాయకులు డంబాలు పలుకుతున్నారన్నారు. అధికారులు ఇకనైనా స్పందించి లబ్దిదారులకు సామాజిక భద్రత ఫించను వెంటనే పంపిణీ చేయాలని హరిబాబు డిమాండు చేశారు.

## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.. ఇవాళ ఉదయం విఐపి విరామ సమయంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాజేష్ బిందాల్, తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేష్, సినీ నటుడు రామచంద్ర రాజు, భారతీయ నటుడు చలనచిత్ర నిర్మాత, గాయకుడు జితేంద్ర మద్నాని, శ్రీలంక ఎంపీ వేలుసామి రాధాకృష్ణన్ లు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గోని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వీరికి వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. కేజీఎఫ్ సినిమాలో విలన్ గా నటించిన రామచంద్ర రాజుతో అభిమానులు సెల్ఫీలు దిగేందుకు ఉత్సాహం చూపించారు. అనంతరం ఆలయ వెలుపలకు వచ్చిన సినీ నటుడు రామచంద్ర రాజు మీడియాతో మాట్లాడుతూ. కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, ప్రస్తుతం సలార్ సినిమా నటించడం జరిగిందని, తెలుగు, తమిళ భాషల్లో మరికొన్ని సినిమాల్లో నటిస్తున్నట్లు రామచంద్ర రాజు తెలిపారు.

## ఆమ్ ఆద్మీ పార్టీ విస్తృత ప్రచారం

**తిరుపతి అర్బన్, మేజర్ న్యూస్:**

తిరుపతి నగరంలో ప్రతి సామాన్యుడి సమస్యలను తెలుసుకుంటూ వ ఆమ్ ఆద్మీ పార్టీ తిరుపతి నియోజకవర్గ కన్వీనర్ బొంతల రాజేష్ రాయల్ విస్తృత ప్రచారం చేపట్టినారు. సామాన్యుడి శంఖారావం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా 11వ రోజు తిరుపతి నగరంలోని పదవ వార్డ్ తుడా రోడ్ ,మున్సిపల్ ఆఫీస్ వెనుక విధుల్లో, పాత కొర్లగుంట రోడ్డు వంటి ప్రాంతాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటాచలపతి, తిరుపతి జిల్లా అధ్యక్షులు – పార్లమెంటు కో. ఆర్డినేటర్ నీరుగట్టు నగేష్ విచ్చేసి ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పలువురికి మోటార్ బైక్ ఉందని కరెంటు బిల్లులు ఎక్కువ వస్తున్నాయని నెపంతో పింఛన్లు రాకుండా చేస్తున్నారని బాధితులు వాపోయారు. సమీపంలో జరగనున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో చీపురు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. పలువురిని పార్టీలోకి ఆహ్వానించి సభ్యత్వ నమోదు. అలాగే పలు చిరు వ్యాపారులను ఆత్మీయతో పలకరించి వారి జీవన విధానాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జిల్లా కమిటీ సభ్యులు టి .జయ కుమార్, నీలా విజయభాస్కర్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఆప్ ప్రజా చైతన్య యాత్ర

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**

ప్రతి సామాన్యుడి ప్రజా సమస్యల పరిష్కారానికి ఆమ్ ఆద్మీ పార్టీ ప్రజా చైతన్య శంఖారావం చేపడుతున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటచలపతి స్పష్టం చేశారు. సామాన్యుడి శంఖారావం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా శనివారం 11వ రోజు నగర పరిధిలోని తాతయ్యగుంట, పాత కొర్లగుంట రోడ్డు ప్రాంతాలలో పర్యటించి కరపత్రాలు పంచుతూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇందులో ఆమ్ ఆద్మీ పార్టీ తిరుపతి నియోజకవర్గ కన్వీనర్ బొంతల రాజేష్ రాయల్, జిల్లా అధ్యక్షులు –పార్లమెంటు కో. ఆర్డినేటర్ నీరుగట్టు నగేష్ పాల్గొని ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారి పర్యటనలో పలువురు మోటార్ బైక్ ఉందని, కరెంటు బిల్లులు ఎక్కువ వస్తున్నాయని నెపంతో పింఛన్లు రాకుండా చేస్తున్నారని ఆప్ నాయకులు వద్ద బాధితులు వాపోయారు. సమీపంలో జరగనున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో చీపురు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. పలువురిని పార్టీలోకి ఆహ్వానించి సభ్యత్వ నమోదు చేపట్టారు. అలాగే పలు చిరు వ్యాపారులను ఆత్మీయతో పలకరించి వారి జీవన విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జిల్లా కమిటీ సభ్యులు టి.జయ కుమార్, నీలా విజయభాస్కర్, అహ్మద్ పాల్గొన్నారు.



## మాట తప్పిన జగన్ రెడ్డి

**- ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఆత్మహత్యలకు పాల్పడ్డ యువత - కమిషన్లకు కక్కుర్తి పడ్డ జగన్ రెడ్డి ప్రభుత్వం**

**- తెలుగు యువత తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు కృష్ణ యాదవ్**



**తిరుపతి, మేజర్ న్యూస్:** ప్రతి సంవత్సరము జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానంటూ నిరుద్యోగ యువతను మోసం చేసే జగన్ ఎక్కిన జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని తెలుగు యువత తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు అక్షింతల కృష్ణ యాదవ్ విమర్శించారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కృష్ణ యాదవ్ మాట్లాడారు. సి ఎం ఐ ఈ నివేదిక ప్రకారం రాష్ట్రంలో 2019 నాటికి నాలుగు శాతం ఉన్న నిరుద్యోగశాతం డిసెంబర్ 2023 నాటికి 6.6% కి పెరిగిందన్నారు నివేదిక ప్రకారం నిరుద్యోగ రేటు జాతీయ స్థాయిలో 17.23 శాతం ఉంటె రాష్ట్రంలో 35.14 శాతం ఎక్కువ అంటే రెండింతలు ఎపి లో ఎక్కువగా ఉన్నారని తెలిపింది. అంటే రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల్లో 73 శాతం పట్టభద్రులే ఉన్నారని గుర్తు చేశారు. ఉపాధి ఉద్యోగ అవకాలు లేక గత మూడు నాలుగేళ్లలో 21,575 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని పార్లమెంట్ సాక్షిగా కేంద్రమంత్రి చెప్పారని పేర్కొన్నారు. మరో వైపు 2021లో కేవలం గంజాయి,మత్తు పదార్ధాలకు బానిసలై ఏపీలో 571 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డట్టు ఎన్సీఆర్బీ నివేదిక చెబుతొందని పేర్కొన్నారు. తెలుగుదేశం 5 ఏళ్ల ప్రభుత్వ హయాంలో పరిశ్రమల ద్వారా 5.13 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించారని నాటి మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా చెప్పారు. కానీ గడచిన నాలుగున్నరేళ్ళలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కమీషన్లకు కక్కుర్తి పడి నాలుగేళ్లలో 17 లక్షల కోట్ల పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరిమేసి 34 లక్షల మంది యువత ఉపాధికి గండి కొట్టారన్నారు. తెలుగుదేశం హయాంలో 2 సార్లు డిఎస్సి నిర్వహించి 17591 ఉద్యోగాలిస్తే ప్రతి ఏటా మెగా డిఎస్సి అన్న ముఖ్యమంత్రి జగన్ ఒక్క టీచర్ ఉద్యోగం భర్తీ చెయ్యలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత తిరుపతి నియోజకవర్గం అధ్యక్షులు కరణం సందీప్. తిరుపతి పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, తిరుపతి పట్టణ ప్రధాన కార్యదర్శి రఫీ, తెలుగు యువత మీడియా కోఆర్డినేటర్ శ్రీరాం బాబి, తెలుగు యువత నాయకులు లోకేష్ ,దిలీప్ రాయల్, సురేష్ రెడ్డి ,వంశీ,గోపిలి, తదితరులు పాల్గొన్నారు.

## స్లిప్ వే రోడ్డు ప్రారంభానికి సిద్ధం



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** చెన్నారెడ్డి కాలనీ నుండి ఇస్కాన్ టెంపుల్ కలుపుతూ నిర్మిస్తున్న స్లిప్ వే రోడ్డు ప్రారంభానికి సిద్ధమైంది. ఈ మేరకు స్లిప్ వే రోడ్డు పనులను శనివారం అధికారులతో కలిసి అభినయ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఏ నియోజకవర్గంలో జరగని అభివృద్ధి తిరుపతి నియోజకవర్గంలో ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేషన్ ద్వారా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. గత ప్రభుత్వాలు నగర ప్రజలకు హామీలు ఇస్తాయి తప్ప అభివృద్ధి చేసింది శూన్యమని గుర్తు చేశారు. గతంలో ప్రభుత్వం చేయూన విధంగా నగర అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి తెలిపారు. స్లిపివేర్ రోడ్డు పనుల్లో రాజీ లేకుండా చూడాలన్నారు. ఇందులో కార్పొరేటర్ బొగ్గుల పునితమ్మ, నాయకులు బొగ్గుల వెంకటేశ్వర్లు, అరుణ్ కుమార్, శ్యామల, వంశీ, శివ, ఈశ్వర్, దిలీప్ జయప్రకాష్, డీఈ శ్రావణి పాల్గొన్నారు.

## నాలుగన్నరేళ్ల వైసీపీ అరాచక పాలనకు స్వస్తి పలకాలి

**- టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్**



**తిరుపతి, మేజర్ న్యూస్:** నాలుగున్నర ఏళ్ల జగన్ రెడ్డి అరాచక పాలనకు స్వస్థపలికే సమయం ఆసన్నమైందని టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ విమర్శించారు. శనివారం రేణిగుంట రోడ్డులోని టిడిపి తిరుపతి పార్లమెంటు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ రెడ్డి సైకో పాలన నుంచి కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ కదిలి రావాలని పిలుపునిచ్చారు. రా కదలిరా కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్య పరచాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందని చెప్పారు. కులాల పేరుతో జగన్ రెడ్డి ప్రజలకు వీడగొట్టి మళ్ళీ సీఎం కుర్చీ ఎక్కాలని చూస్తున్నాడన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీ ధర్ వర్మ, తిరుపతి కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ, పార్లమెంటు కార్యదర్శి యశ్వంత్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు రుద్రకోటి సదాశివం,జగన్నాథం, తులసీదాస్,మధుసూదన్ యాదవ్,శంకర, రాజయ్య, గంధం బాబు, అశోకు, శీను,చెంగయ్య పాల్గొన్నారు.

## జయహో బీసీ కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలి

**- చైతన్య రథాలను జెండా ఊపి ప్రారంభించిన నరసింహ యాదవ్**



**తిరుపతి, మేజర్ న్యూస్ :** బీసీలను చైతన్య పరచడానికి జయహో బీసీ కార్యక్రమం విస్తృతంగా చేపట్టాలని టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం రేణిగుంట రోడ్డు లోని పార్టీ కార్యాలయం వద్ద పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో బీసీలను చైతన్యపరచడానికి జయహో బిసి చైతన్య రథాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ మాట్లాడుతూ ఆనాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు టిడిపి పార్టీ స్థాపించినప్పుడు బీసీలకు తగిన గుర్తింపు నుంచి రాజకీయంగాను ఆర్థికంగానూ ఎదిగేలా చేశారన్నారు. బీసీలకు సముచిత స్థానం కల్పించిన ఘనత ఒక టిడిపికి దక్కుతుందన్నారు. ప్రభుత్వ ప్రకారం గా రాబోయే రోజుల్లో తగిన సహాయ సహకారాలు అందించాలని చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని బీసీలందరూ తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని కోరారు. సార్వత్రిక ఎన్నికలలో బీసీలందరూ ఏకతాటిగా నిలబడి వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని ఆయన కోరారు. బీసీ జయహో రథాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పుష్పావతి యాదవ్, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, కార్పొరేటర్ మునికృష్ణ బీసీ నాయకులు మునుస్వామి యాదవ్ సదాశివం మనోహరాచారి జగన్నాథం తులసి దాస్ రాజయ్య శంకర్ అశోక్ గంధం బాబు శ్రీనివాసులు విశ్వనాథం సుబ్రమణ్యం మరియు సత్తివేడు నియోజకవర్గం నుండి బీసీ నాయకులు శ్రీకాళహస్తి నియోజకవర్గం నుండి బీసీ నాయకులు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీసీలకు న్యాయం జరగాలంటే బిజెపి అధికారంలోకి రావాలి

**: బిజెపి జిల్లా అధ్యక్షులు డా.చంద్రప్ప**

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**

బీసీలందరికీ అన్ని విధాలుగా న్యాయం జరగాలంటే రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వంతోనే సాధ్యమని, రానున్న ఎన్నికల్లో బిజెపిని అఖండ మెజారిటీతో గెలిపించి అధికారంలోకి తీసుకురావాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప పిలుపునిచ్చారు. అయన మాట్లాడుతూ బిజెపి పార్టీ బీసీలకు నిరంతరం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, బీసీల సంక్షేమంపై కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని తెలిపారు. భారతీయ జనతా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన ఆదివారం విశాఖపట్నంలో " బీసీ సామాజిక చైతన్య సభ" ను భారీ ఎత్తున నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా. కె. లక్ష్మణ్, కేంద్ర మంత్రులు, భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు. కుల గణన పేరుతో మత మార్పిడి చేస్తున్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన అధికారులను ప్రాధాన్యత లేని పోస్టింగుల్లో నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపుకుంటుందని, ఇప్పటికైనా బీసీల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే రాష్ట్రంలోని బీసీలు వచ్చే ఎన్నికలలో బుద్ధి చెప్పడం ఖాయమని విమర్శించారు. రాష్ట్రంలోని బీసీల భవిష్యత్ కోసం భారతీయ జనతా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో విశాఖపట్నంలో నిర్వహించే సభకు బీసీలు, బీసీ నాయకులు, కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని చెయ్యాలని ఆయన కోరారు.

## గోవిందనామంతో నగర సంచారం

**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:**

దమర్మాసాన్ని పురస్కరించుకొని రాయలసీమ రంగస్థలి కళాకారుల ఆధ్వర్యంలో శనివారం గోవిందనామ సంకీర్తనతో నగర సంచారం చేపట్టారు. కళాకారులు, భక్తులతో గరుడ దీపాన్ని చేతపట్టి గోవిందనామాన్ని ఆలసిస్తూ వాయిద్యసహకారంతో అత్యంత భక్తి శ్రద్ధతో నిర్వహించారు. ఉదయం 5 నుంచి 7 గంటల వరకు ప్రజలకు భక్తిభావాన్ని తెలియజేస్తూ శ్రీగోవిందరాజస్వామి ఆలయ మాడ వీధులు, గాంధీరోడ్డు మీదుగా తిలక్ రోడ్డు వరకు ఈ గోవిందనామ సంకీర్తన ఎంతో మధురంగా సాగించారు. ఈ సందర్భంగా రంగస్థలి చైర్మన్ గుండాల గోపినాథ్ రెడ్డి మాట్లాడుతూ గోవిందనామ స్మరణం...సర్వపాపహరణమని, పవిత్రమైన ధనుర్మాసంలో గోవిందనామ అలపించి భగవంతుడి కృపకటాక్షాలు కలుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేఎన్. రాజా, జేజిరెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, తిరుపాలాచారి, శాంబోలు హరినాథ్, చెంగారెడ్డి, వెంకట్రామయ్య, కళాకారులు, భక్తులు పాల్గొన్నారు.

# చౌడేపల్లిలో వై.యస్.ఆర్ క్రాంతి పథకం కార్యక్రమం

**చౌడేపల్లి(మేజర్ న్యూస్):** మండలం లోని అంబేద్కర్ భవనం నందు నేడు వైయస్సార్ క్రాంతి పథకం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితి గా విచ్చేసిన వైకాపా మండల అధ్యక్షుడు కూరపర్తి అంజిబాబు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా గత ఏడాది ఎన్నికలు ఏప్రిల్ 11, 2019 నాటికి వివిధ బ్యాంకుల్లో స్వయం సహాయక సంఘాల కు ఉన్న రుణాలను నాలుగు విడతల్లో నేరుగా డ్వాక్రా మహిళలకు అందిస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 'వైఎస్సార్ క్రాంతి పథకానికి శ్రీకారం చుట్టారు. డ్వాక్రా సంఘాలకు ఉన్న బ్యాంకు రుణాలను నేరుగా వారికే చెల్లిస్తూ వైఎస్సార్ క్రాంతి పథకం తీసుకొచ్చారు. అంతేకాదు త్వరలో వైఎస్సార్ క్రాంతి పథకం వారోత్సవాలు నిర్వహించాలన ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 8,71,302 లక్షల డ్వాక్రా సంఘాలకు చెందిన 87,74,674 లక్షల మహిళలకు ఆసరా పథకంలో ఆర్ధిక సహాయం అందనుంది. ఎన్నికల నాటికి ఉన్న రుణాలను డ్వాక్రా మహిళలకు చెల్లిస్తామని హామీ



ఇచ్చామని. ఇప్పుడు నిలబెట్టుకున్నారని, మహిళల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. మహిళలకు పీఅండ్‌జీ, హెచ్‌యూఎల్ లాంటి మల్టీనేషనల్ కంపెనీల ద్వారా చేయూత అందిస్తామన్నారు. పసిపిల్లల నుంచి అవ్వల వరకు సంక్షేమ కార్యక్రమాలు మన ప్రభుత్వం అమలు చేస్తుందని కూరపర్తి అంజిబాబు అన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ భారత్ వరుణ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమం లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుధాకర్, మండల పరిషత్ అధ్యక్షులు గాజుల రామ్మూర్తి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు, నరసింహ యాదవ్, సుధాకర్ రెడ్డి ,సింగిల్ విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి,వెలుగు ఏ.పి.యం.నర్వత్తమ రెడ్డి,,వై.కా.పా యస్సి సెల్ అధ్యక్షులు వరదన గోవిందయ్య ,వై.కా.పా నాయకులు,వివిధ సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## నేడు శ్రీకృష్ణదేవరాయల కాంస్య విగ్రహావిష్కరణ

### -మంత్రి పెద్దిరెడ్డిచే ప్రారంభోత్సవం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:**



పట్టణ సమీపంలోని భీమగాని పల్లె సర్కిల్లో రాయలనాటి చిహ్నాలను గుర్తుచేసుకునేలా అత్యంత సుందరంగా నిర్మించిన శ్రీకృష్ణదేవరాయల కాంస్య విగ్రహాన్ని నేడు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలు ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభించనున్నారు. పట్టణంలో కృష్ణదేవరాయ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో సర్కిల్ ఏర్పాటుకు మంత్రి పెద్దిరెడ్డి సుమారు 50 లక్షల విలువ చేసే స్థలాన్ని కేటాయించారు. అలాగే ఎంపీ మిథున్ రెడ్డి విగ్రహాన్ని విరాళంగా ఇచ్చారు. బలిజ సంఘం నాయకులు పోకల అశోక్ కుమార్, కొండవీటి నాగభూషణం, నానబాల గణేష్, పూల త్యాగరాజు, తదితరుల ఆధ్వర్యంలో విగ్రహావిష్కరణ ఏర్పాట్లు చేపట్టారు. శ్రీకృష్ణదేవరాయ సర్కిల్ ప్రాంతంలో రాతి రథచక్రాలు, ఏనుగులు ఏర్పాటు చేసి ఫౌంటెన్ ఏర్పాటు చేశారు. అలాగే బెంచీలు వేసి గడ్డి ల్యాండ్లో ఎల్ఈడి దీపాలతో పలువురుని ఆకట్టుకునేలా సర్కిల్ ఏర్పాటు చేశారు. సర్కిల్లో స్టీల్ బారికేడ్లు ఏర్పాటు చేసి అందులో వివిధ రకాల పూల మొక్కలు నాటారు. సుమారు పదివేల మంది బలిజలు వస్తారని అంచనా వీరికి రవాణా బోజన, వసతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొండవీటి నాగభూషణం, నానబాల గణేష్ లు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరుకున్నారు.

## సింగల్ విండో తల్లి మృతి

### : మృతదేహానికి నివాళులర్పించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మండలం అన్నూరు పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్, సింగిల్ విండో అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి తల్లి గ్రామం తెల్లవారుజామున శ్రీమతి గోదారమ్మ మృతదేహానికి ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి నివాళులర్పించారు. ఆమె చేసిన సేవలు కొనియాడారు. మండల పార్టీ అధ్యక్షులు శేఖర్ రాజు, ఎంపీపీ లతా బాలాజీ, స్థానిక సర్పంచ్ ధనంజయ వర్మ, హమీద్, ఎం పి టి సి సభ్యులు దేశమ, మన్నెమ్మ, ఆనంద్, ధన శేఖర్ యాదవ్, మురుగయ్య ,శ్రీనివాసులు, నందిని, సర్పంచులు పవన్ కుమార్, గోవిందమ్మ సుందర్ రాజ్ ఆదాం, మంగమ్మ, పుష్పాంజలి తులసి కృష్ణ యాదవ్, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. జనసేన నియోజకవర్గం బాధ్యులు యుగంధర్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మామిడి చెట్లు నరికేశారు... చర్యలు తీసుకోండి...!

### - పోలీసులను ఆశ్రయించిన మహిళా రైతు



**చౌడేపల్లి(మేజర్ న్యూస్):** తన పొలంలోని మామిడి చెట్లను నరికి వేశారు వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు స్థానిక పోలీస్ స్టేషన్ను ఆశ్రయించారు బాధితురాలి కథనం మేరకు చౌడేపల్లి మండలం దుర్గ సముద్రం పంచాయతీ కేతనపల్లికి చెందిన రెడ్డమ్మకు చారాల సమీపంలోని పూలప్పకుంట వద్ద కొంతమేర పొలం ఉంది ఆ పొలంలో సంవత్సరం క్రితం 55 మామిడి చెట్లు నాటుకున్నానని ఆమె తెలిపింది అయితే తన సమీప బంధువులైన వెంకటరమణ,బుజ్జి,ఇంద్రజ, ఇంధువతి , మురళి, శంకర, గార్గేయ,చిన్నాబ్బా, తాము ఎవరు లేని సమయంలో పొలంలోకి అక్రమంగా చొరబడి 55 మామిడి చెట్లను నరికేసారని రెడ్డమ్మ వాపోయింది తన చెట్లను నరికివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆమె స్థానిక పోలీసులను ఆశ్రయించింది.

## సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** సంక్రాంతి పండుగ మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని డైట్ ప్రధాన చాలు డాక్టర్ శేఖర్ అన్నారు. కార్వేటి నగరంలో ఉన్న జిల్లా విద్యాశిక్షణ సంస్థ డైట్ లో హాలో ముందస్తు ముందస్తు సంక్రాంతి పండుగను చాత్రోపాధ్యాయులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. డైట్ లో కుల మతాలకు అతీతంగా అన్ని పండుగలు చాత్రోపాధ్యాయులు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో వెలుగు నింపాలని ఆయన ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ఛాత్రోపాధ్యాయులు కళాశాల ఆవరణంలో ముగ్గులు అందంగా తీర్చిదిద్దారు. ఛాత్రోపాధ్యాయులు పొంగలిపెట్టి దేవత మూర్తులకు నైవేద్యం సంప్రదించారు. భోగి మంటలు వెలిగించి సంబరాలు చేసుకున్నారు. ముందస్తు సంక్రాంతి సందర్భంగా ప్రదర్శనలు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆలరించాయి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం అధ్యాపకులు చంగల్ రాజు, దేవ ప్రసాద్ ,రెడ్డి వెంకటరమణ, నాగరాజు నాయక్, శ్రీనివాసులు, ప్రభాకర్, మహమ్మద్ రఫీ, నిర్మల, సునీత, అనిత, విశ్రాంత అధ్యాపకులు జయరాం నాయుడు, ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోరాటాలను ఉధృతం చేస్తాం

**కార్వేటినగరం (మేజర్ న్యూస్) :** జిల్లా కేంద్రంలో జరుగుతున్న రిలే దీక్షలను 26 రోజు కార్వేటినగరం ప్రాజెక్టు నుంచి పాల్గొని జయప్రదం చేయాలని ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షుడు వాడ గంగరాజు పిలుపునిచ్చారు. ప్రాజెక్టులో అంగన్వాడీల సమస్యలను పరిష్కరించుకోవడానికి ఐక్యంగా పోరాటాలను ఉధృతం చేయాలని అంగన్వాడీ జనరల్ బాడీ సమావేశంలో సిఐటియు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నిక ప్రాజెక్టు కార్యదర్శిగా మమత అధ్యక్షురాలుగా లక్ష్మీనరసింహ కోశాధికారిగా విజయ ఉపాధ్యక్షులుగా యువరాణి ,భాను సహాయ కార్యదర్శులుగా సాలమ్మ సుగుణ రాణి మరియు 15 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది సందర్భంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ నిరంతరం అంగన్వాడీలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కారం కోసం నూతన కమిటీ కృషి చేస్తుందని తెలిపారు

## అక్కడ రేషన్ తీసుకోవాలంటే మిట్ట ఎక్కాల్సిందే



**చౌడేపల్లి (మేజర్ న్యూస్) :** మండలంలోని పరికి దొన గ్రామ పంచాయతీ నందు సామిరెడ్డిపల్లి లో రేషన్ తీసుకోవాలంటే ఇబ్బందులు పడాల్సిందే. అక్కడ సిగ్నల్స్ రావు ఏదైనా జరిగితే అంతే సంగతులు. మారుమూల గ్రామం లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఉపాధ్యాయులు హాజరు పట్టిక వేయలన్న , ఆన్లైన్ యాప్ నమోదు చేయాలన్న, నానా తంటాలు పడాల్సిందే. ఎందుకంటే అక్కడ ఎటువంటి సిగ్నల్స్ పనిచేయవు. అక్కడ ఫోన్ మాట్లాడాలంటే చాలా కష్టం. ఏదైనా అత్యవసరమైతే ఇక అంతే సంగతులు. మిట్టపైకి వస్తేనే సిగ్నల్స్ వస్తాయి. ప్రతి సారి ఉపాధ్యాయులు మిట్టపైకి వచ్చి ఆన్లైన్లో నమోదు చేయాల్సిందే. అంతేకాకుండా ప్రభుత్వం వారు ఇచ్చే నిత్యవసర సరుకులు తీసుకోవాలంటే దాదాపుగా ఒక కిలోమీటర్ల పైన నడిచి వెళ్లి అక్కడికి అక్కడి నుంచి తెచ్చుకోవాల్సింది. కావున సంబంధిత అధికారులు వెంటనే తగు చేపట్టాలని గ్రామస్థులు కోరుచున్నారు.

## ప్రవాసాంధ్రుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి-చిట్టిబాబు, కిసన్



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గ ప్రవాస ఆంధ్రుల ఆత్మీయ సమ్మేళనం తెలుగుదేశం పార్టీ గంగాధర నెల్లూరు నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ థామస్ పరిచయ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ ప్రభావశీలుల గుర్తింపు కమిటీ రాష్ట్ర సభ్యులు భీమినేని చిట్టిబాబు నాయుడు, ఎన్నారై కోఆర్డినేటర్ గురుసాల కిషన్ చంద్ శనివారం సంయుక్తంగా ప్రకటన చేశారు. ఆదివారం బెంగళూరులోని దేవే గౌడ్ పెట్రోల్ బంక్ దగ్గర ఉన్న శ్రీహరి కళ్యాణ మండపంలో మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. జీడి నెల్లూరు నియోజకవర్గ ప్రవా సాంద్రులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మండలాల్లో కొనసాగుతున్న చల్లా బాబు పర్యటన

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పుంగనూరు మండలం మాగండ్లపల్లి,ఏటవాకిలి పంచాయతీలలో శనివారం ఇంటింటికి జనసేన తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా మూడవరోజు పర్యటించి టీడీపీ జనసేన మినీ మానిఫెస్టో "బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారంటీ" ల కరపత్రాలను ప్రజలకు ఇచ్చి వివరించిన పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చల్లా రామచంద్రా రెడ్డి, జనసేన జిల్లా కార్యదర్శి పగడాల రమణ వచ్చే ఎన్నికలలో టీడీపీ జనసేన కి ఓటేయాలని ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన పార్టీ రూరల్ అధ్యక్షులు విరూపాక్ష, మాధవ్ రెడ్డి, జిల్లా పోగ్రామ్స్ సెక్రటరీ చైతన్య రాయల్, టౌన్ ప్రసిడెంట్ నరేష్ రాయల్,ఉపాధ్యక్షులు ఆసురి బాలాజీ , కుమార్ , పోలీస్ గిరి, జనసేన ప్రధాన కార్యదర్శి హరీ నాయక్, మురళి రాయల్, బాలాజీ నాయక్, రెడ్డి, చలపతి,నగేష్ , మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలు అరికట్టండి

- వ్యవసాయ శాఖ అధికారి తీరుపై సభ్యులాగ్రహం - సజావుగా సర్వసభ్య సమావేశం - ఓ నాయకుడి కుట్ర పై సుతిమెత్తగా చురకలంటించిన:యం.పి.పి

**నిజాయితీగా పనిచేస్తున్న...ప్రతి పైసా ప్రజల కోసం వెచ్చించా...ఇదిగో రుజువులు....క్షేత్రస్థాయిలో పరిశీలించుకోవచ్చు...తప్పని తేలితే....నిలదీయండి...మీకు ఆ హక్కు ఉంది...చెప్పుడు మాటలు వినకండి...తప్పుడు ఆరోపణలతో విడగొట్టే రాజకీయ కుట్రకు ఉసిగొలిపే ప్రయత్నం చేసిన జిల్లా నాయకుడికి సుతిమెత్తగా చురకలంటించిన మండల పరిషత్ అధ్యక్షులు**

**వి.కోట మేజర్ న్యూస్ :** వి.కోట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షులు యువరాజు ఆధ్వర్యంలో సజావుగా సాగింది.ఈ సందర్భంగా శాఖల వారిగా జరిగిన అభివృద్ధిని మండల అధికారులు ప్రజాప్రతినిదుల దృష్టికి తీసుకువచ్చారు.గత మూడేళ్ల క్రితం వేసవిలో ట్యాంకుల ద్వారా నీటి సరఫరా చేసిన వారికి 6.6కోట్ల రూపాయలు బిల్లులు మంజూరైనట్లు గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారి తెలిపారు. వ్యవసాయ శాఖ రైతులకు అమలు చేస్తున్న వివిధ పథకాలు సభ దృష్టికి అరాకొరా వ్యవసాయ అధికారి తీసుకొచ్చారు.సభ్యుల్లో ఆగ్రహం పెల్లబికింది.ఇటీవల మండల కేంద్రంలో నకిలీ విత్తనాలు మాఫియా పెట్రేగిపోయింది.వ్యవసాయ అధికారి నిర్లక్ష్యంతోనే రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అధికారి తీరును కుంబార్లపల్లి సర్పంచ్ సుభాష్ ఎండగట్టారు.విత్తనాలు విక్రయించే దుకాణాలు దారుడే పరిహారం నాసిరకం విత్తన బారిన పడిన రైతుకు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారికి సూచించారు.ప్రతి నెల విత్తన దుకాణాలు తనిఖీ చేయకపోవడంతోనే దుకాణదారులు నఖిలి విత్తనాలను రైతులకు అంటగడుతున్నారన్నారనీ వైస్ ఎంపీపీ తమిమ్ ఖాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.వ్యవసాయ శాఖ అధికారి మౌనం పై సభ్యులు నిలదీశారు.ఉద్యాన శాఖ రైతులకు తీసుకొచ్చిన వివిధ పథకాలను ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు కోటేశ్వరరావు సభలో వివరించారు.కుప్పం ప్రభుత్వ నర్సరీలో నాణ్యమైన



విత్తన నారు అందుబాటులో ఉందని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.టమోటా, కాకర, బీర,మిరప,వంగ తదితర విత్తన నారు రాయితీ కింద ప్రభుత్వం సరఫరా చేస్తోందని ప్రతి రైతు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రం ద్వారా నారు కొనుగోలు చేసుకుని విత్తుకోవాలని సూచించారు. పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు సభకు హాజరు కాలేదు.యస్.బండపల్లి పశు వైద్యాధికారి అమలు చేస్తున్న వివిధ పథకాలను వివరించారు. సహాయ సంచాలకులు హాజరు కాకపోవడంపై ప్రజా ప్రతినిధులు అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.పశు వైద్యాధికారి పశు సంవర్ధక శాఖ అమలుచేస్తున్న వివిధ రాయితీ పథకాలు,పశు పోషణలో తీసుకోవాల్సిన మెళుకువలను వివరించారు. జగనన్న పాలు వెల్లువ కింద పాల సేకరణ కేంద్రాల సంఖ్యను పెంచాలని ఏపీఎంసీ కోరారు. మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి మండల పరిషత్ అధ్యక్షులు వివరించారు. ఓ నాయకుడు తనపై అబాండాలు వేసి మండల పరిషత్ ప్రాదేశిక సభ్యులను విడగొట్టేందుకు యట్నించటాన్ని పరోక్షంగా ప్రస్తావించారు.ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా చేపట్టిన సిసి రోడ్లు,డ్రైనేజీలు,బోరు బావులు,పైప్ లైన్లు తదితర పనులకు గాను మండల పరిషత్, మరియు ఇతర గ్రాంట్ల ద్వారా 2కోట్ల 40 లక్షల రూపాయలు పనులు చేసినట్లు తెలిపారు. గ్రామాల వారిగా జరిగిన ప్రతి పనిని సభ్యులు తనిఖీ చేసుకోవచ్చని జరగకుంటే తనను నిలదీయాలని సూచించారు. చెప్పుడు మాటలు వినోద్దని సభ్యులకు హిత బోధ చేశారు.జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల్లో దూసుకు పోతోందని పథకాలన్నిటిని గ్రామాల్లోకి తీసుకెళ్లి ప్రజలను ఎన్నికలకు సిద్ధం చేయాలని కోరారు. స్వపక్షంలోనే విపక్షం తయారు చేయాలన్న ఓ నాయకుడి కుట్రను భగ్నం చేసేలా ఆధారాలు సభ ముందు ఉంచారు. ఇలాంటివి మానుకోవాలని సుతిమెత్తగా అధినాయకుడికి చురకలంటించారు. రాష్ట్ర రోడ్డు కార్పొరేషన్ డైరెక్టర్ బాలుగురునాథ్ మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ప్రజలకు సంక్షేమ పథకాలు చేరేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.వి.కోట ప్రభుత్వ ఆసుపత్రికి జనాభా ప్రాతిపదికన కావలసిన మందులు సరఫరా చేసే విధంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా పరిషత్ సలహాదారుడు గౌస్, అమర్నాథ్, మండల తహశీల్దార్ చిట్టిబాబు,ఎంపిడిఓ రఫీ, నాయకులు పంచాయతీ కార్యదర్శులు లు పాల్గొన్నారు.

## ధర్మ పోరాట బహిరంగ సభను విజయవంతం చేయండి

- నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చిన బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్



**పుంగనూరు, మేజర్ న్యూస్:**
పుంగనూరు పట్టణంలోని స్థానిక బీసీవై పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీవై పార్టీ నాయకులు హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఈనెల 13న పుంగనూరు మండలంలోని చదళ్ల గ్రామంలో నిర్వహించే ధర్మ పోరాటం సభను నియోజకవర్గ ప్రజలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ ధర్మ పోరాట సభలో రైతుల శ్రమ దోపిడీ, నిరుద్యోగం, వలసలు, ఆడపడుచుల భద్రత, పాలకుల అరాచకాలపై చర్చించి రాజకీయ మార్పు కోసం అడుగులు వేసే దిశగా బహిరంగ సభ వేదిక కానున్నది తెలిపారు.అనంతరం ధర్మ పోరాటం గోడ పోస్టర్లను బీసీవై పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆవిష్కరించారు.

## గ్రామీణ యువత అరవింద్ కేజ్రీవాల్ ను స్ఫూర్తిగా తీసుకొని రాజకీయాల్లోకి రావాలి: నందిని



**వరదయ్యపాలెం,మేజర్ న్యూస్**
ఆమ్ ఆద్మీ పార్టీ సత్యవేడు నియోజకవర్గ కన్వీనర్ మొరంపల్లి నందిని చేపట్టిన సామాన్యుడి శంఖారావం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా 10వ రోజు కేవీబి పురం మండలం కలతూరు గ్రామంలో పర్యటించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు మరియు పార్లమెంట్ కోఆర్డినేటర్ నీరుగట్టు నగేష్ విచ్చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చదువుకున్న యువత ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ను స్ఫూర్తిగా తీసుకొని రాజకీయాల్లోకి రావాలని కోరారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్దే, అభివృద్ధి అన్నారు.అనంతరం పార్టీలోకి పలువురు యువతను చేర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో యువత జే.దినకర్,వి.విల్సన్,అజిత్,టి.శేఖర్,వి.నాగార్జున,ఏ.సన్నీ,యన్.యువరత్నం తదితరులు పాల్గొన్నారు

## కేజీబీవీ విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** రొంపిచెర్ల కేజీబీవీ పాఠశాలలోని విద్యార్థులకు కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో పరీక్షా సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థ అధ్యక్షుడు డా.ఎం.పవన్ కళ్యాణ్ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి అనేది జీవితంలో కీలక గట్టమని అన్నారు. ప్రతి ఒక్కరు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. పది, ఇంటర్ పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకొని రావాలని అన్నారు. అనంతరం పాఠశాలలోని చదువుతున్న 100 మంది పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం, పాఠశాల ప్రత్యేక అధికారిని సుజాత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెండు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు చోరీ

- రూ.2లక్షలు నష్టం



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** వ్యవసాయ పొలాల వద్ద ఉన్న రెండు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల ను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారని ట్రాన్స్కో ఏఈ రాంప్రసాద్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మండలంలోని బోడిపాటివారి పల్లి గ్రామపంచాయతీ, కె.ఎన్.కురవపల్లె, పుట్టావారి పల్లె గ్రామాల పరిధిలో రెండు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను శుక్రవారం రాత్రి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారని తెలిపారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల చోరీతో రూ.2 లక్షల వరకు నష్టం జరిగిందన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని ఏఈ తెలిపారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల చోరీపై సంఘటనా స్థలాన్ని రొంపిచెర్ల ఎస్సై పరిశీలించారు.

## ఎస్సీ సెల్ అధికార ప్రతినిధిని పరామర్శించిన డాక్టర్ థామస్

**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** గంగాధనెల్లూరు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ థామస్ మండల పార్టీ అధ్యక్షులు గంధమనేని జయశంకర్ నాయుడు నాయకులు కార్యకర్తలు తో కలిసి చిత్తూరు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధిని కొత్తపల్లి రమేష్ ని పరామర్శించారు. మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ 49. కొత్తపల్లి మిట్ట కు చెందిన చిత్తూరు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధిని కొత్తపల్లి రమేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు . సమాచారం తెలుసుకున్న టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ థామస్ రమేష్ ను కలిసి పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. నాయకులు కార్యకర్తలతో పంచాయతీలోని విశేషాలు ఏంటి అని ఆరా కాసేపు అందరితో తన ఆనందాన్ని వ్యక్తిపరిచారు. వీరి వెంట గుండయ్య , ప్రధాన కార్యదర్శి దాము, స్వామి దాస్ , శ్రీధర్ యాదవ్ , చంద్రబాబు నాయుడు , గురునాథం, గుణశేఖర్ జీవన్ సతీష్ లోకేష్ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## అంగన్వాడీలపై ప్రభుత్వం ఎస్మా ప్రయోగించిన తగ్గేదే లేదు



**పలమనేరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడిలు చేస్తున్న సమ్మెను నిర్వీర్యం చేయాలని జీవో నెంబర్ రెండు ప్రకారం ఎస్మా ప్రయోగించిన సమ్మె చేయకుండా తగ్గేదే లేదని అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ సిఐటియు, సమరశీల, ఏఐటీయూసీ, ఐఎఫ్టియు నాలుగు యూనియన్ నాయకులు శాంతి, భారతి, రాధా, చిలకమ్మా, ప్రభావతి, పద్మ, మంజుల, మహేశ్వరి, రాణి, ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంగన్వాడీ చేస్తున్న సమ్మె శనివారంతో 26వ రోజు చేరుకున్న సందర్భముగా పలమనేరు పట్టణంలో అంగన్వాడీలు ప్రభుత్వంపై కారాలు మిరియాలు నూరారు. రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టుపై ఏమాత్రం గౌరవం లేదని తేట తెల్లమవుతున్నదని విమర్శించారు. అంగన్వాడీలు అడుగుతున్న మూడు డిమాండ్లు న్యాయపరమైనవా కాదా రాష్ట్ర ప్రభుత్వం బహిరంగ ప్రకటన చేయాలన్నారు. గత ప్రభుత్వాలు అంగన్వాడీలపై ప్రయోగించిన నిర్బంధాలను ఎదుర్కొని నిలబడ్డామని, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పెట్టే నిర్బంధాలు తమకేమీ కొత్తేమి కాదని ఎన్ని నిర్బంధాలు తట్టుకుని మా హక్కులను సాధించుకునే వరకు సమ్మెను ఆపే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో నాలుగు యూనియన్ల నాయకులు, వర్కర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు.

## నాలుగవ రోజు కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె

**పలమనేరు మేజర్ న్యూస్**
నాలుగవ రోజు శనివారం కూడా పారిశుద్ధ కార్మికుల సమ్మె నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎ ఐ టీ యు సి కార్యదర్శి మద్దెల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని కోరారు.సమాన పనికి సమాన వేతనం 26,000 జీతం ఇవ్వాలి, టైం స్కేల్ వర్తింపచేయాలి ఉద్యోగ భద్రత కల్పించాలి, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మిట్ చేయాలి,కార్మికులకు సంక్షేమ పథకాలు, మున్సిపల్ ఆఫ్ కాష్ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ గ్రాడ్యుటి సగం జీతం పెన్షన్ గా ఇవ్వాలని తదితర డిమాండ్ తో సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు శ్రీనివాసులు జాన్ ఆనంద్ రమేష్ బాబు, ఎం బాలాజీ వై బాబు బి వెంకటేష్ ఆర్ వాసు సురేష్ ఎం ఆనంద్ అంజి కార్మికులు పాల్గొన్నారు.

## భరద్వాజ తీర్థం లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక అభిషేకాలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయం భరద్వాజతీర్థం చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామికి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు, వేదపండితులు ఆధ్వర్యంలో కలశ స్థాపన పూజలు నిర్వహించారు అనంతరం. స్వామికి పాలు పెరుగు పంచామృతం పసుపు కుంకుమ సుగంధ ద్రవ్యాలుతో ప్రత్యేక అభిషేకము నిర్మించారు అనంతరం స్వామివారికి ధూప దీప నైవేద్యం సమర్పించి స్వామివారికి విశిష్ట అలంకారంనీ నిర్వహించారు.

## పేదల ఆకలి తీరుస్తున్న అన్నా క్యాంటీన్




**గుడిపాల, మేజర్ న్యూస్:**
గుడిపాల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 172వ రోజు అన్నా క్యాంటీన్ ద్వారా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్య నాయుడు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది పేద ప్రజ లు కార్యక్రమంలో పాల్గొని భోజనం చేశారు. బెంగళూరు వాస్తవ్యులు చంద్రయ్య నాయుడు అన్నా క్యాంటీన్ కు భోజనం విస్తరణ చేయడం జరిగింది. గుడిపాల మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు, జై చంద్ర, సుధాకర్, యాదవ్, ఐజాక్, శివారెడ్డి ఆనంద్ చౌదరి ,మండల ప్రచార కార్యదర్శి కిట్టు ,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పల్లెల్లో పర్యటిస్తూ.. అందరినీ పలుకరిస్తూ..!

**-గడప గడపలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అపూర్వ స్వాగతం**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**
"పల్లెల్లో పర్యటిస్తూ.. కనిపించే ప్రతి ఒక్కరినీ పలుకరిస్తూ యోగ క్షేమాలు అడగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పట్ల జనం సానుకూలత వ్యక్తం చేస్తున్నారు." చంద్రగిరి పంచాయతీ పరిధిలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నిర్వహించారు. గాండ్ల వీధి, చాకలి వీధి, విజయ నగర్ కాలనీలో పర్యటించారు. గ్రామ దేవతలకు పూజలు చేసిన తర్వాత గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ జాబితాను అందజేశారు. ఆ తర్వాత ప్రతి ఇంటా లబ్దిదారులతో మాట్లాడి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ప్రతి వీధిలో స్థానిక ప్రజలు హర్షిత్ రెడ్డికి హారతులు పట్టి సాదరంగా ఆహ్వానించగా ప్రతి ఇంటా కరోనా సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన మేలును గుర్తు చేసుకుని మోహిత్ రెడ్డిని ఆదరిస్తామని మాట ఇచ్చారు.

**అంతటా.. అపూర్వ స్వాగతం..!**
రాజకీయ పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మంచి పనులతో ఆయన కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి అపూర్వ స్వాగతం లభించింది. చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన అభివృద్ధి గురించి హర్షిత్ రెడ్డి వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదరించాలని కోరారు. గ్రామాల్లో రాజకీయ కక్షలకు అవకాశం లేకుండా అందరినీ సమానంగా చూసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి తీరు పట్ల స్థానిక ప్రజలు సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని హర్షిత్ రెడ్డి మండల అధికారులకు విన్నవించారు.

# టీడీపీతోనే పేదల అభ్యున్నతి... సంక్షేమం - కుప్పం టీడీపీ ఇంఛార్జి

**కుప్పం, మేజర్ న్యూస్ :** బడుగు, బలహీనవర్గాలతో పాటు పేదల అభ్యున్నతి కోసం నిరంతరం పాటు పడే పార్టీ తెలుగుదేశమని ఆ పార్టీ కుప్పం ఇంఛార్జి పి.ఎస్.మునిరత్నం పేర్కొన్నారు.శనివారం కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కుప్పం టీడీపీ ఇంఛార్జి పి.ఎస్.మునిరత్నం,టిడిపి మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు,గోపీనాథ్‌లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బడుగు, బలహీనవర్గాల కోసం పుట్టిందన్నారు. పార్టీ ప్రారంభం నుంచి పేదలు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందని తెలిపారు. పార్టీకి బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు వెన్నుదన్నుగా నిలబడాలని కోరారు. ప్రస్తుతం అన్ని వర్గాల ప్రజలు ఏకమై టీడీపీని గెలిపించడానికి ముందుకొస్తున్నారన్నారు.అందరి భవిష్యత్తుకు టీడీపీ భరోసా ఇస్తుందని పేర్కొన్నారు.వైసిపి అధికారం చేపట్టినప్పటి నుండి రాష్ట్రంలో అరాచకాలు పెరిగిపోయిందన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టడానికి అప్పుడు ప్రజలకు ముద్దులు పెట్టి గెలిచి



నేడు గుద్దలు గుద్దుతున్నారని ఆరోపించారు. సొంత పార్టీ నాయకులే జగన్ను నమ్మే పరిస్థితి లేదని, అలాంటిది రాష్ట్ర ప్రజలు ఎలా నమ్ముతారని అన్నారు. అధికార పార్టీ కాలం చెల్లిందని, రాబోయేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమేనని అన్నారు. టిడిపి అధికారం చేపట్టిన వెంటనే అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి సవివరంగా తెలియజేశారు. అలాగే బిసిల అభ్యున్నతికి ప్రత్యేక చట్టాన్ని తీసుకురానున్నట్లు తెలిపారు. వైసిపి ప్రభుత్వం పంచాయతీరాజ్ నిధులను మళ్లించి...వ్యవస్థను నిర్వీర్య%శీ% చేశారని ఆరోపించారు. ముఖ్యంగా వాలంటరీ వ్యవస్థ వల్ల గ్రామంలో సర్పంచ్ లకు విలువ లేకుండా పోయిందన్నారు.వైసిపి అధికారం చేపట్టినప్పటి నుండి కుప్పం నియోజకవర్గంలో వైసిపి నాయకులు వెనుకబడిన తరగతుల వారికి చెందిన సుమారు కోట్ల రూపాయల విలువ చేసే భూములను కబ్జా చసారని ఆరోపించారు. బిసిలు బలహీనులు కాదు బలవంతులు నినాదంతో జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.టిడిపి హయాములో ఆదరణ పతకం ద్వారా కులవృత్తి దారులను ప్రోత్సహించినట్టు తెలిపారు. అలాంటిది వైసిపి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలు తరగతుల వారి అభివృద్ధికి చేసింది ఏమీ లేదన్నారు. కావున బడుగు బలహీనవర్గాలు తరగతుల వారు అభివృద్ధి చెందాలంటే టిడిపి అధికారంలోనికి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుప్పం టీడీపీ ఇంఛార్జి పి.ఎస్.మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు,మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్, గోపీనాథ్, మాజీ శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ దేవస్థానం చైర్మన్ ఆర్.ఆర్ రవి మున్సిపల్ ప్రధాన కార్యదర్శి ఆర్ముగం, మాజీ తిరుపతి గంగమ్మ దేవస్థానం డైరక్టర్ మంజునాథ్, మాజీ ఎంపీటీసీ వేణు తదితరులు పాల్గొన్నారు.

## కదలిరా.. కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**- చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షులు పులి వర్తి నాని పిలుపు**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు పార్లమెంటు పరిధిలో ఈనెల 19వ తేదీన టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించనున్న కదలిరా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షులు పులివర్తి నాని పిలుపు నిచ్చారు. ఈ మేరకు ఆయన శనివారం సాయంత్రం మాజీ ఎమ్మెల్సీ బియన్ రాజసింహులుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఇటీవల ప్రకాశం జిల్లా కనిగిరి జిల్లాలో తమ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు టిడిపి శ్రేణులకు కదలిరా పిలుపునిచ్చారన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 29 వరకు రాష్ట్ర వ్యాప్తంగా సాగుతుందని అందులో భాగంగా 19వ తేదీన చిత్తూరు పార్లమెంట్ పరిధిలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమాన్ని గంగాధరనెల్లూరు మండలంలో నిర్వహించాలని తాత్కాలికంగా నిర్ణయించామని తెలిపారు. అయితే అక్కడ కార్యక్రమాలు నిర్వహించే సాధ్యసాధ్యులను మరోసారి పరిశీలించి వాస్తవ వేదికను ప్రకటిస్తామని తెలిపారు ఈ కార్యక్రమానికి పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తదితరులు హాజరవుతారని వెల్లడించారు. భారీ ఎత్తున నిర్వహించడం ఈ కార్యక్రమానికి చిత్తూరు పార్లమెంటు పరిధిలోని టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని నాని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, జిల్లా కార్యదర్శి చంద్రప్రకాష్, జి జే యం చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ గురజాల చెన్నకేశవ నాయుడు, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యను పరిష్కరించాలి

**- కార్మికులకు మద్దతు ప్రకటించిన గాలి భాను ప్రకాష్**

**పుత్తూరు, మేజర్ న్యూస్:**
మున్సిపల్ కార్మికుల న్యాయపరమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి వారికి న్యాయం చేయాలని నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గాలిబాను ప్రకాష్ డిమాండ్ చేశారు శనివారం మున్సిపల్ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెకు మద్దతు తెలిపి ఆయన మాట్లాడారు. కరోనా కష్టకాలంలో కూడా మున్సిపల్ కార్మికులు ప్రాణాలు తెగించి ప్రజల ప్రాణాలు కాపాడటంలో ముందున్నారన్నారు.




అలాంటివారికి జీతాలు పెంచాలని అడగడంలో తప్పేముందనీ ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపడుతుందని కార్మికులందరినీ ఆదుకుంటామని జీతాలు పెంచే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. మున్సిపల్ కార్మికుల సమస్యను అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. కార్మికులందరికీ ఇళ్ల స్థలాలు కూడా మా ప్రభుత్వంలో మంజూరు చేస్తామని తెలిపారు ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌర అధ్యక్షులు డి మహేష్ మాట్లాడుతూ ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం కనీస వేతనం 26 వేల రూపాయలు మంజూరు చేయాలని, సీయల్స్, క్యాజువల్ అమలు చేయాలని మున్సిపల్ కార్మికుల డిమాండ్స్ పరిష్కరించాలని నినాదాలు చేశారు. జనసేన పార్టీ నుండి గోపి రాయులు మద్దతు తెలిపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు పుత్తూరు పార్టీ అధ్యక్షులు గాలి జీవరత్న నాయుడు, మాజీ ఎంపీపీ గంజి మాధవయ్య ,మున్సిపల్ మాజీ చైర్మన్ యుగంధర్, వైస్ చైర్మన్ ఆనందు ,మాధవ నాయుడు, గణేష్, బొబ్బిలి ,బాబు నాయుడు, యూనియన్ నాయకులు గోపి, కార్మికులు గణేష్ కుమార్, చందు, భారతి ,మని, విజయ్ కుమార్, యాకోబు ,అంకయ్య, గోవింద్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా నో బ్యాగ్ డే

**తొట్టంబేడు, మేజర్ న్యూస్:**
తొట్టంబేడు మండలం దిగువ సాంబయ్యపాలెం పాఠశాలలో మొదటి, మూడవ శనివారం పాఠశాలలో జరిగే నో బ్యాగ్ డే వలన పిల్లలు మానసిక, శారీరక ధారుఢ్యం పెరుగుతం దని నో బ్యాగ్ డే కార్యక్రమ సందర్భంగా దిగువ సాంబయ్య పాళెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కయ్యూరు. బాలసుబ్రమణ్యం అన్నారు. చదువుతో పాటు విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని, భవిష్యత్ లో ఎదురయ్యే ఎటువంటి ఒడిదుడుకులైనా ఎదుర్కొనే లా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పిల్లలు చిత్ర లేఖనం, పద్యపఠనం, కథలు చెప్పడం, గేయాలు, ఆటలు పోటీలు, సృజనాత్మక కృత్యాలలో పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు. ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం.
కె. సురేష్ బాబు, ఫోన్ నెంబర్: 94416 65773
ఎన్. లక్ష్మీనారాయణ ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింద మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
సత్యవేడు, నాగలాపురం, పిచ్చాటూరు, నారాయణవనం, కెవిబి పురం

## శ్రీ తిరుమలనంబి చెంతకు శ్రీ మలయప్పస్వామివారు



**తిరుమల మేజర్ న్యూస్ :** తిరుమల శ్రీవారి ఆలయంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు శనివారం సాయంత్రం సహస్రదీపాలంకార సేవ అనంతరం శ్రీ తిరుమలనంబి ఆలయం చెంతకు వేంచేపు చేశారు. ప్రతి ఏడాదీ "తన్నీరముదు" ఉత్సవం మరుసటిరోజు ఈ కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా తిరుమలనంబివారికి మేల్‌చాట్ శేషవస్త్రాన్ని సమర్పించారు. శ్రీవైష్ణవ భక్తాగ్రేసరుడు, శ్రీవేంకటేశ్వరుని సేవలో తన జీవితాన్ని అర్పించిన మహనీయుడు తిరుమలనంబి. వీరు సాక్షాత్తు శ్రీ భగవత్ రామానుజాచార్యులవారికి మేనమామ. ఈ కార్యక్రమంలో తిరుమల జీయంగార్లు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## జయహెూ బిసి ప్రచార వాహనాల నిర్వహణకు జి జే యం బరోసా



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా టిడిపి బీసీ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయహెూ బిసి ప్రచార వాహనాలను నడపడానికి అయ్యే వ్యయాన్ని జి జే యం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గురజాల జగన్ మోహన్ సమకూరుస్తారని హామీ ఇవ్వడం జరిగిందని ఆ సంస్థ ట్రస్టీ చెన్న కేశవులు నాయుడు తెలిపారు . శనివారం స్థానిక టిడిపి జిల్లా అధ్యక్షులు పులివర్తి నాని, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ జయహెూ బీసీ ప్రచార రథాలు ఆదివారం నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రచారంలో పాలుపంచుకుంటాయని స్పష్టం చేశారు.జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంబంధిత జయహెూ బీసీ ప్రచార రథాలు ఆదివారం నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రచారంలో పాలుపంచుకుంటాయని స్పష్టం చేశారు.ఈ క్రమంలో వైకాపా పాలనలో బీసీలకు జరిగిన అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తారని తెలిపారు. అనంతరం జి జే యం చారిటబుల్ ట్రస్టు ట్రస్టీ గురజాల చెన్నకేశవ నాయుడును టిడిపి బీసీ నాయకులు దుశ్యాలవతో సన్మానించారు . ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు వెంకటేష్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్ క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మేషక్, చిత్తూరు మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శశికర్ బాబు, రఘు పాల్గొన్నారు.

## ఎం.సి.ఏ మొదటి సెమిస్టర్ ఫలితాలలో విజయం బిజనెస్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్ :** శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వారు మే నెల 2023 న నిర్వహించిన ఎంసిఏ మొదటి సెమిస్టర్ యొక్క ఫలితాలను శనివారం విడుదల చేయడం జరిగింది. ఇందులో చిత్తూరు నగరం లోని స్థానిక సుందర రాజపురం నందుగల విజయం బిజినెస్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరచారని ఆ సంస్థ అధినేత డా. ఎం. తేజోమూర్తి తెలిపారు. అత్యధిక జీపీఏ సాధించిన విద్యార్థులు మంగసముద్రం పూర్ణిమ 8.43 జి పి ఎ, పగడాల దనుషా 8 29 జి పి ఎ సి. చరిష్మా 8.24, జి పి ఎ,పి. గౌతమి8.24 జి పి ఎ, సయ్యద్ ఆఫ్రిన్ జాహా 8.06 జి పి ఎ, పి. నవీన్ కుమార్ 8.03 జి పి ఎ పరీక్షలకు హాజరయిన వారిలో 83.75 శాతం ఉత్తీర్ణత సాధించారని ఆయన తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అకడమిక్ డైరక్టర్ డా. శైలజామూర్తి, ప్రిన్సిపల్ డా. కె. జయంత్. అధ్యాపకులు శ్రీనివాసన్, రఘురామ్, దినకర్, కవిత చంద్రమౌళిలు అభినందించారు.

## అంబరాన్నిఅంటిన సంక్రాంతి సంబరాలు

### సంప్రదాయ విలువలకు సంక్రాంతి ప్రతీకగా నిలుస్తుంది : డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** సాంప్రదాయ విలువలకు సంక్రాంతి పండుగ ప్రతిగా నిలుస్తుందని తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి తెలిపారు. రానున్న సంక్రాంతిని పురస్కరించుకుని ముందస్తుగానే 15వ డివిజన్ కార్పొరేటర్ తూకివాకం శాలిని మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో బైరాగి పట్టెడలోని ఎంజీఎం హైస్కూల్లో శనివారం నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి, గౌరవ అతిథిగా రాయలసీమ విద్య సంస్థల అధినేత ఆనంద్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాలు పోటీలు అంబరాలంటే విధంగా చిచ్చుదిగారు. రంగులు వల్లులు, గొబ్బెమ్మలు, పాడిపంటలతో కలకలలాడే భోగి మంటలు భగభగలు దుడు బసవన్నలు హరిదాసు కీర్తనలతో మహిళలు ఆటపాటలుతో మహిళలు సందడి చేశారు. చెరుకు ఘడియలు తీయదనల్లా కలబోసుకుని చేసే సంక్రాంతి పండుగ నైతిక విలువలకు సంస్కృతి సంప్రదాయాలు నిలిచే విధంగా తీర్చిదిద్దారు. అలాగే భోగిమంటలు, పొంగళ్ళు, పూజా కార్యక్రమం, గంగిరెద్దులు, గాలిపటాల పోటీలు, ముగ్గుల పోటీలు, సాంస్కృతి కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ పట్టణ విద్యార్థులకు గ్రామీణ సంస్కృతి సాంప్రదాయాలు గుర్తుండేలా సంక్రాంతి సంబరాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ సంద్భంగా ప్రజలకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్పొరేటర్ శాలిని మహేష్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా సంక్రాంతి సంబరాలు విద్యార్థుల కోసం నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులకు మన దేశ సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ముఖ్యంగా నగరవాసులకు సంప్రదాయ సంక్రాంతి పండుగ గురించి తెలియజేయాలని ప్రతి సంవత్సరం విద్యార్థులతో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువఅన్వేష్, మండల విద్యాశాఖ అధికారులు బాలాజీ, భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురుగన్, అరుణ, ఉపాధ్యాయులు బండి మధుసూదన్ రెడ్డి, రవికుమార్, ముని శారదర, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనసేనపార్టీ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను కలసిన ఐరాల మండల జనసేనపార్టీ నాయకులు



**ఐరాల,(మేజర్ న్యూస్)** జన సేనపార్టీ వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్ ను మంగళగిరిలో ఉన్న కేంద్ర జనసేనపార్టీ కార్యాలయంలో శనివారం ఉదయం చిత్తూరు జిల్లా ఐరాల మండల జనసేనపార్టీనాయకులు మర్యాద ˇపూర్వకంగా కలిసి చిత్తూరు జిల్లా రాజకీయ పరిస్థితులు గురించి చర్చించినట్లు చిత్తూరు జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు తెలిపారు. ఈసందర్భంగా చిత్తూరు జిల్లాలోని నియోజక వర్గాల వారిగ సుమారు 3 గంటలు పాటు సుదీర్ఘంగా మాట్లాడారు. అందులో రానున్న ఎన్నికల నియోజక వర్గంలో కులాలువారిగా ఓట్లు జాబితా గురుంచి వివరంగా అడిగి తెలుసుకున్నారు అని అన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యపాత్ర గా టీమ్99 పోషించడం ,ఐరాల సానే రమేష్ రాయల్ టీమ్ 99 సభ్యులు,సురేష్, మదన్,లతోపాటు సుమారు 100 మంది సభ్యులు పాల్గొన్నట్లు పూలప్రభాకర్ పేర్కొన్నారు.

## జీ తెలుగు లో డ్రామా జూనియర్స్ సీజన్ 7 వ ఆడిషన్స్ ప్రారంభం

**తిరుపతి, మేజర్ న్యూస్ :** తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సరికొత్త కార్యక్రమాలు అందించడంలో ముందుండే జీ తెలుగు ప్రతిభావంతులను ప్రోత్సహించడంలోనూ తన పాత్ర పోషిస్తుందని, జీ తెలుగు ప్రతిష్టాత్మక కార్యక్రమం డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్తో మీ ముందుకు వచ్చేస్తోందని ఆ కంపెనీ ప్రతినిధి ప్రసాద్ తెలిపారు .శనివారం తిరుపతి లో ఏర్పాటు చేసిన సమావేశం లో ప్రసాద్ మాట్లాడుతూ ఈసారి తెలుగు రాష్ట్రాల్లోని పిల్లలతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన పిల్లలకు అవకాశం కల్పిస్తోందని పేర్కొన్నారు. చిన్న పిల్లల్లో నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించిందన్నారు. 3 నుంచి 13 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఇదే సువర్ణావకాశం అని, మీ పిల్లల్లోని ప్రతిభను గుర్తించి వారి భవిష్యత్తుకు బాటలు వేసేందుకు జీ తెలుగు మీకు అవకాశం అందిస్తోందని పేర్కొన్నారు. జీ తెలుగు పాపులర్ షో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ఆడిషన్స్ తో మునుపెన్నడూ లేని విధంగా బిగ్ స్టేజ్ పై మెరిసే ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే మీరు చేయాల్సిందేంటంటే.. పిల్లల్లోని టాలెంట్ని ప్రతిబింబించేలా 2 నిమిషాల నిడివి గల వీడియోను DramaJuniorsS7Auditions. Zee5.com లో పోస్ట్ చేయాలి. లేదా 9100054301 %dramajuniorsseason7@gmail.com వి 5 కూడా పంపించవచ్చు. లిప్ సింక్ ఉన్న వీడియోలు పరిగణనలోకి తీసుకోబడవని గమనించాలని ఆయన తెలిపారు.

## ఈవీఎం ఓటింగ్ విధానంపై అవగాహన



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్** కేంద్ర ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ కమిషనర్, ఓటింగ్ అధికారి సూచనలతో కార్పొరేషన్ కార్యాలయంలో ఈవీఎంలో ఓటింగ్ విధానంపై అవగాహన కల్పించారు. ఓటు నమోదు అధికారి, కమిషనర్ హరిత ఆధ్వర్యంలో డిసెంబర్ 18న ప్రారంభమైన ఓటింగ్ అవగాహన కార్యక్రమం ఈనెల 31వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా మున్సిపల్ ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఈవీఎం ఓటింగ్ పద్ధతిలో ఓటు ఎలా వేయాలో అనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రజల చేత ఈవీఎం ద్వారా ఓటు వేయడాన్ని ప్రత్యక్షంగా చూపించి అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. అవగాహన ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ హరిత కోరారు.

## విక్రమ్ నేషనల్ టెన్నిస్ టోర్నమెంట్ క్రీడా పోటీలు శ్రీకాళహస్తికి గర్వకారణం




**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం విక్రమ్ కాలేజ్ డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో విక్రమ్ ఐస్టా సీనియర్ నేషనల్ టెన్నిస్ టోర్నమెంట్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణంలో గతంలో జాతీయ క్రీడలకు నాంది పలికింది. గతంలో సిద్ధులు చలమయ్య ఆధ్వర్యంలో ఈ యొక్క క్రీడలను కొనసాగించారు. ప్రస్తుతం విక్రమ్ విద్యాసంస్థలు అధినేత డాక్టర్ చంద్రశేఖర్ ఈ యొక్క క్రీడలకు శ్రీకారం చుట్టడం చాలా సంతోషకరమైనది. క్రీడలు మానసిక ఉత్తేజంనీ కలిగిస్తుంది శారీరకంగా మానసికంగా దృఢత్వం కలిగిస్తుంది శారీరకంగా దృఢత్వం మానసికంగా స్థిరత్వం ఏర్పడి క్రీడలు కాకుండా ఏరంగంలో అయినా డాక్టర్లను ఇంజనీరింగ్ లేకుంటే విద్యార్థులను ఉద్యోగులు ఏరంగంలో అయినా కూడా ఉన్న వారి ప్రతిభను కనబరుస్తారు. దానికి కారణం ఈ యొక్క క్రీడలే వేదిక అవుతుంది తెలియజేశారు. కాబట్టి ఈ క్రీడలను ప్రోత్సహిస్తున్న డాక్టర్ చంద్రశేఖర్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఒకేసారి ఆరు టెన్నిస్ కోట్లలో ఆడే అవకాశం ఉందని తెలియజేశారు. ఈ విధంగా ఎక్కడ కూడా ఆడే అవకాశం లేదని అన్నారు. జాతీయస్థాయిలో అందరిని ఇక్కడికి ఆహ్వానించుకుని ఇక్కడ క్రీడా కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తూ వారికి చక్కని భోజనం వసతి ఏర్పాటు చేస్తూ మరియు అకాడమినేషన్ కూడా ఏర్పాటు చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను. శ్రీకాళహస్తి వాయు లింగేశ్వర క్షేత్రము కాకుండా కలంకారికి కూడ ప్రసిద్ధి చెందింది. అదేవిధంగా జాతీయ టెన్నిస్ క్రీడలకు శ్రీకాళహస్తి వేదిక అవడం చాలా సంతోషకరమైనది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విక్రమ్ కాలేజ్ సిబ్బంది మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన టెక్నాలజీతో పరంఫేవర్స్ రోడ్డు

**: డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి**



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

భూగర్భ జలాలు నిల్వ ఉంచేందుకు నూతన టెక్నాలజీతో పరంఫేవర్స్ రోడ్డు నిర్మాణలు చేపడుతున్నట్టు డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి తెలిపారు. రహదారుల నిర్మాణంలో నూతన టెక్నాలజితో నగర పరిధిలోని నవోదయ కాలనీలో నిర్మిస్తున్న పరంఫేవర్స్ రోడ్డు నిర్మాణ పనులను శనివారం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్, నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా భూమన అభినయ్ మాట్లాడుతూ తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్ నవోదయ కాలనీలో 330 మీటర్ల పొడవుతో ఆధునిక నూతన టెక్నాలజీతో మునిసిపల్ కార్పొరేషన్ రోడ్డును నిర్మిస్తున్నట్లు తెలిపారు. పరంఫేవర్స్ టెక్నాలజీతో నిర్మిస్తున్న ఈ రోడ్డుపై వర్షం నీరు నిలబడదని, మొత్తం నీరు రోడ్డు పీల్చుకోవడంతో సమీపా ప్రాంతాల్లో భూగర్భ జలాలు నిల్వ వుండేందుకు ఎక్కువ అవకాశం వుందన్నారు. ఈ నూతన టెక్నాలజీతో 53 లక్షలతో నిర్మిస్తున్న రోడ్డు వలన పూర్తి ప్రయోజనం కలిగితే, మరిన్ని పరంఫేవర్స్ రహదారుల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. తిరుపతి నియోజకవర్గం అభివృద్ధికి తీసుకోవాల్సిన అన్ని రకాల చర్యలను కౌన్సిల్ అనుమతితో చేపట్టడం జరుగుతుందన్నారు. పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచనలు చేసారు. ఈ కార్యక్రమాల్లో మునిసిపల్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డి, డిఈ సంజీవ్ కుమార్, టౌన్ బ్యాంక్ చైర్మెన్ కేతం జయచంద్రా రెడ్డి, మార్కెట్ మునిరామి రెడ్డి, దినేష్ రాయల్, మూలం అశోక్ రెడ్డి, శ్యామల, రాఘవులు, బాలాజీ నాదముని, నారాయణ పాల్గొన్నారు.

## అవ్వ తాతలకు అండగా వైయస్సార్ పెన్షన్



**గంగవరం మేజర్ న్యూస్ :** అవ్వ తాతలకి అండగా వైయస్సార్ పెన్షన్ పేదలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందని పలమనేరు శాసనసభ్యులు ఎన్ వెంకటే గౌడ పేర్కొన్నారు.శనివారం స్థానిక రైతు భరోసా కేంద్రం ఆవరణలో ఏర్పాటుచేసిన నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైయస్సార్ పెన్షన్ పెంపు మహోత్సవాల్లో పెన్షన్ నగదు మొత్తం రూ 2750 నుంచి 3000 రూపాయల పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ చంద్రమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం వైయస్సార్ పెన్షన్ వైఎస్ఆర్ పెన్షన్ కానుక పథకం వృద్ధులు,ఒంటరి మహిళలు,చేనేత కార్మికులు తదితరులకు ప్రతినెల రూ 2750 రూపాయల చొప్పున పింఛన్ మొత్తాన్ని జనవరి మాసం నుండి రూ 3000 రూపాయలకు పెంచిందన్నారు. గంగవరం మండలంలోని 8440 మంది పెన్షనర్లకు రూ 2.59కోట్లు పంపిణీ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోఎంపీపీ నీరుగట్టి వెంకటరమణ,పలమనేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రహ్లాద, మండల కన్వీనర్ మోహన్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు గిరి రాజారెడ్డి,వినోద్ కుమార్ రెడ్డి,ఎంపీటీసీలు భారతి మహేష్, లేఖ్యబాలు, శ్రీధర్ నాయకులు జె ఇ సుమంత్ (నాని ), బద్రి, మంజునాథ్ రెడ్డి, ఆనంద, రెడ్డి ప్రసాద్, జమీర్ భాష, బాబు, మండల అధికారులు, సచివాలయాల సిబ్బంది, పెన్షన్ దారులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# హథీరాంజీ మఠం ఆక్రమణల కూల్చివేత

## ఆక్రమణలు చేపట్టితే కఠిన చర్యలు: ఫిట్ పర్సన్ రమేష్ నాయుడు





**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

శ్రీస్వామీ హథీరాంజీ మఠానికి చెందిన పుదిపట్ల గ్రామ సర్వే నెంబరు 9/1 లోని 2ఎకరాల 17 సెంట్ల భూమిలో కె.వెంకటేష్ అనే వ్యక్తి అక్రమంగా రేకుల షెడ్, ప్రహరీ గోడను నిర్మించడంతో సమాచారం అందుకున్న హథీరాంజీ మఠం డిప్యూటీ కలెక్టర్, ఫిట్ పర్సన్ రమేష్ నాయుడు మఠం సిబ్బందిని వెంటబెట్టుకుని మటన్ స్థలంలో అక్రమంగా నిర్మించిన షెడ్డును శనివారం తొలగించారు. ఈ సందర్భంగా ఫిట్ పర్సన్ రమేష్ నాయుడు మాట్లాడుతూ మఠంకు చెందిన సదరు స్థలంలో అక్రమంగా ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదని పలుమార్లు వెంకటేష్ అనే వ్యక్తికి సిబ్బంది ద్వారా సమాచారం అందించిన అతను ఖాతరు చేయక అక్రమ నిర్మాణాలను కొనసాగిస్తూ వచ్చారన్నారు. సదరు స్థలంలో గతేడాది అక్టోబర్ 9వ తేదీన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామని, బోర్డు సైతం తీసివేసి అక్రమ నిర్మాణ పనులు కొనసాగించాడన్నారు. దీనిపై అక్టోబర్ 11న ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు కూడా చేశామన్నారు. అక్రమ నిర్మాణదారుడికి దేవాదాయ దర్మాదాయ చట్టం 30/1987 లోని సెక్షన్ 83 ద్వారా గత ఏడాది డిసెంబర్ 9వ తేదీన నోటీసు ఇవ్వగా, ఆ నోటీసుకు ఎటువంటి ప్రతి స్పందన రాలేదన్నారు. శనివారం ఉదయం మఠం సిబ్బంది, ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్, జిల్లా ఎండోమెంట్ అధికారి సహకారంతో పుదిపట్ల గ్రామ సర్వే నెంబరు 9/1లో చేపట్టిన అక్రమ కట్టడాలను జెసిబి యంత్రాలతో తొలగించడం జరిగిందన్నారు. తొలగించిన నిర్మాణ శిథిలాలను మఠం స్థలం నుండి ఖాళీ చేయడానికి రెండు రోజులు గడువు ఇచ్చామన్నారు. మఠంకు చెందిన భూములలో ఏదైనా అక్రమ నిర్మాణాలు చేపడితే దేవాదాయ ధర్మాదాయ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

త్వరలో ఆ షాపులను స్వాధీనం చేసుకుంటాం...

తిరుపతి పట్టణంలో గాంధీ రోడ్డు, పాత టిటిడి ఆఫీసు రోడ్డు, ప్రకాశం రోడ్డు, జిఎస్ మాడా స్ట్రీట్, కర్నాల వీది, కోలా విధి, బెరి విది, అనంత విధి. ఆర్ఎస్ మాడా స్ట్రీట్, ఆర్ఎన్ మాడా స్ట్రీట్, తిరుచానూరులోని మఠం భవనంలో వున్న సుమారు 128 షాపులకు 2019 సంవత్సరములోనే కాలం ముగిసినప్పటికీ, అప్పటి మహంత్ అర్జున్ దాస్ పట్టించుకొలేదన్నారు. షాపులను పొందిన వారు మఠానికి ఎటువంటి డామేజెస్ చెల్లించకుండానే 2023 సంవత్సరము చివరి వరకు కొనసాగారన్నారు. వీరందరికీ కూడా దేవాదాయ ధర్మాదాయ చట్టం ప్రకారం నోటీసులు ఇచ్చిన స్పందించలేదని, త్వరలో ఈ షాపులను కూడా స్వాధీనం చేసుకుంటామని చెప్పారు.

## అంగన్వాడీలపై ప్రభుత్వ చర్య హేయమైనది : ఆర్కాట్ కృష్ణప్రసాద్

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

అంగన్వాడి కార్యకర్తలపై ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడాన్ని పిచ్చుకపై బ్రహ్మాస్త్రంగా పోల్చారు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్కాట్ కృష్ణప్రసాద్. ఈ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ గత 26 రోజులకు పైగా అంగన్వాడీ కార్యకర్తలు తమ న్యాయపరమైన కోర్కెలకోసం సమ్మె చేస్తుంటే ప్రభుత్వం వారిని బుజ్జగించే ప్రయత్నం చేయకపోగా అంగన్వాడీ కార్యకర్తలపై షరతులు విధిస్తూ ఎస్మా దారుణం ఆన్నారు. తక్షణమే ప్రభుత్వం అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరంలో వెలిసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో కార్వేటినగరం తాసిల్దార్ రవికుమార్ రాజు కార్యాలయ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలయ అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ భక్తులు ప్రజలు వారింట్లో జరిగే శుభకార్యాలు పుట్టినరోజు, పెళ్లిరోజు ఇలాంటి కార్యక్రమాలకు ప్రతి శనివారం ఆలయం ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తులకు ఏర్పాటు చేసే అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చని తెలిపారు . ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

**కాణిపాకం ఉచిత వైద్య శిబిరం లో**

## కాణిపాకం ఆలయ ఈవో ఎ. వెంకటేశు

ఐరాల,(మేజర్ న్యూస్) కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆస్థాన మండపం లో శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం4 గంటల వరకు తిరుపతి కి చెందిన అష్టర్ నారాయణాద్రి ఆస్పత్రి, వాసన్ ఐ కేర్ ఆస్పత్రి లు సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో కాణిపాకం ఆలయ ఈవో ఎ. వెంకటేశు పాల్గొని వైద్యపరీక్షలు చేసుకున్నారు. ఈ ఉచిత వైద్య సిబిరంలో ఆలయ సిబ్బంది,భక్తులు, లతోపాటు పరిసర గ్రామాల ప్రజలు కు ఉచిత కంటి పరీక్షలు, చెవి పరిక్షలు,సుగర్ బిపి తదితర వైద్య సేవలు చేశారు. ఈ కార్యక్రమంలో , ఏఈఓ కృష్ణారెడ్డి, సూపర్డెంట్ కోదాడపాణి, డాక్టర్ సాయికుమార్, క్యాంప్ ఇన్ చార్జీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# అనంతపురంలో ఘనంగా జేఎన్టీయూ 13వ స్నాతకోత్సవ దృశ్యాలు



















































